# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

Pravasi Bharatiya Divas

సూర్యాపేట | శుక్రవారం | 9-1-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:359 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## బంగ్లాదేశ్ లో మైనారిటీలపై దాడులు

బంగ్లాదేశ్ లో ఇటీవల మైనారటీ హిందువులపై దాడులు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. దైవ దూషణ పేరుతో హిందూ యువకుడిని కొట్టి చంపిన ఘటన నుంచి మొదలుకొని దొంగతనం ఆరోపణలతో తరమడంతో హిందూ యువకుడు ఒకరు కాలువలో దూకి చనిపోవడం వరకు.. గృహ దహనాలు, మహిళలపై అత్యాచారాలు సహా పలు దారుణాలు జరుగుతున్నాయి. ఒక్క డిసెంబర్ నెలలోనే మొత్తం 51 ఘటనలు చోటుచేసుకున్నాయి.



## భారత మార్కెట్లపై ట్రంప్ ఎఫెక్ట్

- రూ.8 లక్షల కోట్లు ఆవిరి
- 780 పాయింట్లతో నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్
- 26,000 పాయింట్ల దిగువకు చేరుకున్న నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలతో ముగిశాయి. సూచీలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాలను చవిచూశాయి. భారత్, అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య సందిగ్ధత సూచీలపై ఒత్తిడి పెంచింది. రష్యాకు చెక్ పెట్టేందుకు భారత్ తదితర దేశాలపై 500 శాతం సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధం కావడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలహీనపరిచింది.



## ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ప్రీ ప్రైమరీ విద్య

- రేవంత్ రెడ్డితో హిమాచల్ ప్రదేశ్ మంత్రి సమావేశం- తెలంగాణ సీఎంపై ప్రశంస
- రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలను వివరించిన ముఖ్యమంత్రి
- జాతీయ విద్యా విధానం తరహాలో తెలంగాణ విద్యా విధానం తీసుకు రానున్నట్లు వెల్లడి
- మల్లేపల్లి ఐటీసీని సందర్శించాలని హిమాచల్ మంత్రికి రేవంత్ రెడ్డి సూచన

హైదరాబాద్,జనవరి8, (నిజం చెప్తుతాం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హిమాచల్ ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ ఠాకూర్ నేతృత్వంలోని బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు వివరాలను హిమాచల్ ప్రదేశ్ మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకేచోట మినీ యూనివర్సిటీ తరహాలో రూ. 200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. జాతీయ విద్యా విధానం తరహాలో త్వరలో తెలంగాణ విద్యా విధానం తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మల్లేపల్లి ఐటీసీని సందర్శించాలని హిమాచల్ ప్రదేశ్ మంత్రికి ముఖ్యమంత్రి సూచించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణంపై హిమాచల్ మంత్రి రోహిత్ ఠాకూర్ ఆసక్తి కనబరిచారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.

## మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందజేసిన మంత్రులు


- కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మంత్రులు కొండా సురేఖ, సీతక్క.. బీఆర్ఎస్ అధినేత ఆత్మీయ పలకరింపు
- "బాగున్నారా అమ్మా" అని పలకరించిన కేసీఆర్
- మంత్రులకు అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో కేసీఆర్ సత్కారం



హైదరాబాద్,జనవరి8, (నిజం చెప్తుతాం)

ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను పంచాయతీ రాజ్ & మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క, రాష్ట్ర దేవదాయ ధర్మదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మర్యాదపూర్వకంగా కలిశారు. మరికొద్ది రోజుల్లో మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానున్న సందర్భంగా జాతరను సందర్శించాలని కోరుతూ కేసీఆర్ ని ప్రభుత్వం తరపున వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఆహ్వాన పత్రికను, మేడారం ప్రసాదం అందజేశారు. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ శోభమ్మ దంపతులు, వారిని పసుపు కుంకుమ వస్త్రాలు, తాంబూలాలతో సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందు స్వీకరించిన మహిళా మంత్రులు, కాసేపు పరస్పర యోగక్షేమాలు, ఇష్టాగోష్టి అనంతరం మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు.





## అమెరికా నౌకలను ముంచేస్తాం

- వెనెజువెలాతో సంబంధముందంటూ రష్యా జెండా కలిగిన ట్యాంకర్‌ను సీజ్ చేసిన అమెరికా
- అవసరమైతే అమెరికా నౌకలను ముంచేస్తామన్న రష్యా ఎంపీ
- ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో హెలికాప్టర్‌తో అమెరికా మెరైన్ల ఆపరేషన్

వెనెజువెలాతో సంబంధం ఉందంటూ, రష్యా జెండా కలిగిన ఆయిల్ ట్యాంకర్‌ను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో జరిగిన ఈ ఘటనపై రష్యా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

## నిరుద్యోగుల అరెస్టు అప్రజాస్వామికం

- అశోక్ నగర్‌లో నిరుద్యోగుల అరెస్టు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత తీవ్ర విమర్శలు
- అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చిందని విమర్శ
- వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి, అందుకు అనుగుణంగా నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్



హైదరాబాద్,జనవరి8,(నిజం చెప్తుతాం)

రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయాలంటూ ఆందోళన చేస్తున్న నిరుద్యోగులను అరెస్టు చేయడం దారుణమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, నిరుద్యోగుల అరెస్టు అప్రజాస్వామికమని అన్నారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ హామీలు గుప్పించిందని విమర్శించారు.

## ఏపీలో 13 మంది అధికారులపై ఏసీబీ కేసులు..

- 13 మంది ఏపీ అధికారులపై ఏసీబీ కేసులు
- ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసిన ఏపీ హైకోర్టు
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఏసీబీ



అమరావతి,జనవరి8,(నిజం చెప్తుతాం)

ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 13 మంది ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసుల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తును కొనసాగించేందుకు సర్వోన్నత న్యాయస్థానం పచ్చజెండా ఊపింది. ఈ కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. 2016-2020 మధ్య కాలంలో పలువురు ప్రభుత్వ అధికారులపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలతో ఏసీబీ కేసులు నమోదు చేసింది. విజయవాడలోని సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సీఐయూ) ద్వారా ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అయితే, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే నాటికి సీఐయూను అధికారికంగా పోలీస్ స్టేషన్‌గా నోటిఫై చేయలేదని, కాబట్టి ఆ కేసులకు చట్టబద్ధత లేదని నిందిత అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ వాదనతో ఏకీభవించిన హైకోర్టు, ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఏసీబీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.



## ట్రాన్స్‌జెండర్ల కోసం ఈపీఎఫ్‌ఓ కీలక నిర్ణయం

- ట్రాన్స్‌జెండర్ ఉద్యోగులకు ఈపీఎఫ్‌ఓ కీలక వెసులుబాటు
- పీఎఫ్ రికార్డుల్లో పేరు, జెండర్ మార్పు ప్రక్రియ సులభతరం
- అధికారిక ధృవీకరణ పత్రంగా ట్రాన్స్‌జెండర్ ఐడీ కార్డుకు ఆమోదం

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌ఓ) సామాజిక సమానత్వం దిశగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌జెండర్ (లింగమార్పిడి) ఉద్యోగులు తమ పీఎఫ్ ఖాతా రికార్డులలో పేరు లేదా జెండర్ మార్చుకునే ప్రక్రియను సరళతరం చేసింది. ఇకపై కేంద్ర ప్రభుత్వం జారీ చేసే ట్రాన్స్‌జెండర్ సర్టిఫికెట్ లేదా ఐడీ కార్డును ఈ మార్పుల కోసం అధికారిక ధృవీకరణ పత్రంగా ఆమోదిస్తున్నట్లు ఈపీఎఫ్‌ఓ ప్రకటించింది.

## 2026 తొలి ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో




- ఈ నెల 12న పీఎస్ఎల్వీ-సీ62 ద్వారా ఈఓఎస్-ఎన్1 ఉపగ్రహ ప్రయోగం
- వ్యవసాయం, పర్యావరణ పర్యవేక్షణ కోసం 'అన్వేష' ఉపగ్రహం
- ప్రధాన ఉపగ్రహంతో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలు కూడా
- స్పెయిన్ స్టార్టప్ అభివృద్ధి చేసిన రీ-ఎంట్రీ టెక్నాలజీ ప్రదర్శన

హైదరాబాద్,జనవరి8,(నిజం చెప్తుతాం)

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరంలో తన తొలి ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈ నెల 12వ తేదీన ఉదయం 10:17 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ మొదటి ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (ఈఓఎస్-ఎన్1)తో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహమైన ఈఓఎస్-ఎన్1కు 'అన్వేష' అని కూడా పేరు పెట్టారు. వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, పర్యావరణ పర్యవేక్షణ వంటి కీలక రంగాలలో దేశ సామర్థ్యాన్ని పెంచడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది.

## డ్రగ్స్ దందా...

- కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష
- హెరాయిన్, మెథంఫెటమైన్‌లతో పట్టుబడిన భారతీయులు



కువైట్ న్యాయస్థానం మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష విధించింది. హెరాయిన్, మెథంఫెటమైన్‌లతో పట్టుబడిన ఇద్దరికి అక్కడి న్యాయస్థానం మరణ శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించిన కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ, ఇటీవల ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ఇందులో భాగంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో నిఘా పెట్టి ఇద్దరు భారతీయులను అరెస్టు చేశారు.

# రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ నేత పైడిపల్లి కిషోర్ బాబు



బోనకల్:జనవరి 8 నిజం చెపుతాం జాతీయ కాంగ్రెస్ నాయకురాలు వాయినాడ్ పార్లమెంటు సభ్యులు ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని తలసేమియా చిన్నారుల కొరకు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో పైడిపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ. తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి వస్తుంది లేని యెడల వారి ప్రాణాలకు ప్రమాదం అని ,ఎన్నో ఏండ్లు గా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ అనేక మంది చిన్నారులకు సహాయ పడుతున్న నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ పదం కన్వీనర్ పాసంగుల పాటి కోటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మతోట జన ప్రియ కుమార్, మధిర నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జంగం రాజేష్, మండల కాంగ్రెస్ నాయకులు మరీదు శ్రీనివాసరావు, ఆశ్రయ సేవా సొసైటీ అధ్యకుడు ఇరుగు నవీన్, ప్రధాన కార్యదర్శి తగరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి




మధిర.జనవరి 8 నిజం చెపుతాం మధిర పట్టణంలోని శ్రీనిధి డిగ్రీ కాలేజ్ లో రోడ్ భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధిర కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు మాట్లాడుతూ, యువత ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో ముందుండాలని, వేగ నియంత్రణ చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జన్ను భద్రయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే శిక్షలు, న్యాయపరమైన పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు రోడ్డు భద్రతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. శ్రీనిధి కాలేజ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా మారాలని, రోడ్డు భద్రత విషయంలో అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. తదనంతరం, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మధిర పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయవాదులు, పోలీసులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని, రోడ్డు భద్రత నినాదాలతో పట్టణంలో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, న్యాయవాదులు మరియు ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నో ఏండ్ల రైతుల కల,భట్టి విక్రమార్క చొరవతో నేడు నెరవేరనున్నది.


**- రావినూతల ఆళ్లపాడు రోడ్డు పనులు ప్రారంభం.**
**- సంతోషంలో అన్నదాతలు.**
**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపిన ఇరు గ్రామ ప్రజలు**
**- గతంలో చేబ్రోలు వెంకటేశ్వర్లు వినతి కి స్పందన, ఎనిమిది కోట్లు మంజూరు**






బోనకల్ జనవరి 8 నిజం చెపుతాం బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి 8 కోట్ల రూపాయలతో ఆళ్లపాడు టు రావినూతల బీటి రోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు.ఈ రోడ్డు వలన ఆళ్ళపాడు, రావినూతల రోడ్డు సుగమం కానుంది.ఎన్నో ఏళ్ల రైతుల ఆకాంక్ష నెరవేరబోతోంది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపిన ఇరు గ్రామ ప్రజలు,ఈ కార్యక్రమంలో రావినూతల సర్పంచ్ భద్రు నాయక్ ,పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కందుల పాపారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ శ్రీను, ఆళ్ళపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు మండల కమిటీ సభ్యుడు పారా వెంకట మోహన్ రావు తోటకూర వెంకటేశ్వరరావు మలాది లింగయ్య పారా శ్రీనివాసరావు మరీదు వెంకటరావు, రావినూతల వార్డు సభ్యులు వై.హేమూన్, నాయకులు రూప్లా నాయక్, ఆవునూరి సత్యనారాయణ, శ్రీ పాటి నాగరాజు , ఇండ్ల నాని, ఆళ్ళపాడు రావినూతల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# శ్రీమద్విరాట్ పోతులూరి గోవిందమాంబ సమేత వీర బ్రహ్మేంద్ర స్వామి విగ్రహాల ఊరేగింపు





హుజూర్నగర్ మండలం జనవరి 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ని శ్రీ మద్విరాట్ పోతులూరి గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నిర్మాణం జరుగుతున్నది నిర్మాణం భాగములో భాగంగా ఆళ్లగడ్డ దేవాలయం వద్ద తెలుప కళాశాల నందు తయారుచేసిన శిల్ప విగ్రహాలు తొమ్మిదో తారీఖు సాయంత్రం నాలుగు గంటలకు ప్రత్యేక వాహనములో వేపల సింగారం గ్రామం లో చేరుతాయి శ్రీ మద్విరాట్ పోతులూరి గోవిందమ్మ సమ్మెత వీరబ్రహ్మేంద్రస్వామి 40 అడుగుల రాతి ధ్వజస్తంభం వినాయకుడు నవగ్రహాలు బలిపీఠం సోమ సూత్రం సరస్వతి అమ్మవారు శివలింగం సిద్దయ్య నంది విగ్రహాలు మన గ్రామ పొలిమేల నుండి మేళ తాళాలతో భారీ ఊరేగింపుగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వద్ద భద్రపరిచితుడు ఇట్టి కార్యక్రమంలో దాతల దేవాలయ నిర్మాణానికి సహకరించిన దాతలు గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోతులూరి గోవిందమాంబ సమేతంగా వీరబ్రహ్మేంద్రస్వామి దివ్య ఆశీస్సులు పొందాలనీ కోరుచున్నాము

## అమరావతిని జగన్ అడ్డుకోలేరు: మంత్రి నారాయణ

రాజధాని అమరావతి నిర్మాణం ఆగబోదని, వైసీపీ అధినేత జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ స్పష్టం చేశారు. అమరావతిపై జగన్‌కు పూర్తి అవగాహన లేదని, మిడిమిడి జ్ఞానంతో అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.నదీ గర్భంలో నిర్మాణాలు చేపడుతున్నామంటూ జగన్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. నదీ గర్భానికి, నదీ బేసిన్‌కు మధ్య ఉన్న తేడాను కూడా జగన్ తెలుసుకోలేకపోతున్నారని విమర్శించారు. రైతులు రెండో విడత భూసమీకరణకు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటం చూసి ఓర్వలేకే జగన్ అసూయతో అవాస్తవాలు మాట్లాడుతున్నారని నారాయణ ఆరోపించారు.

# క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం





**- క్రికెట్ ను ప్రారంభించిన డీస్పీ శ్రీనివాస్ రెడ్డి**

గరిడేపల్లి జనవరి 8 (నిజం చెపుతాం) క్రీడలతో మానసిక, శారీరిక దృఢత్వం పెంపుతుతుందని కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రోజు మండలంలోని పొనుగోడు గ్రామంలో పొనుగోడు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రాబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యాలను గుర్తించడానికి ఈ క్రీడలు ఎంతో దోహదపడుతుందని అన్నారు. వరసగా మూడు రోజులు జరిగే పోటీలో పాల్గొనే క్రీడాకారులు తమ క్రీడా స్ఫూర్తి ని చాటాలని, స్నేహ పూరిత వాతావరణం లో క్రీడలు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ చలికంటి నరేష్, గ్రామ సర్పంచ్ కటకం వేణు, ఉప సర్పంచ్ జోగు అరవిందరెడ్డి, మాజీ ఎంపీపీ కటకం ఆశ రమేష్, మాజీ సర్పంచ్ జోగు సరోజనమ్మ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య సర్పంచ్ అయితే- భర్తల పెత్తనం దేనికి ?

**- సర్పంచ్ ప్రమాణస్వీకారం తర్వాత గ్రామాల్లో హాట్ టాపిక్**




నాగారం,జనవరి 08.నిజం చెపుతాం...నాగారం సర్కిల్ పరిధిలోని ఇటీవల గ్రామపంచాయతీల్లో నూతన సర్పంచ్‌ల ప్రమాణస్వీకారాల అనంతరం ఒక కీలక ప్రశ్న మళ్లీ తెరపైకి వచ్చింది భార్య సర్పంచ్ అయితే పాలన ఎవరి చేతుల్లో ఉంటుంది? మహిళలకు రిజర్వేషన్ ద్వారా అధికారంలోకి వచ్చిన సర్పంచ్‌లు నిజంగా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటారా? లేక పరోక్షంగా భర్తలే అన్ని వ్యవహారాలు నడిపిస్తారా? అన్నదానిపై గ్రామాల్లో తీవ్ర చర్చ కొనసాగుతోంది.కొన్ని చోట్ల మహిళా సర్పంచ్‌లు స్వయంగా సమావేశాలకు హాజరై, అభివృద్ధి పనులపై నిర్ణయాలు తీసుకుంటూ అధికారాన్ని తమ చేతుల్లోనే ఉంచుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే మరికొన్ని గ్రామాల్లో మాత్రం పతి పంద మారలేదని, భర్తలే అధికార కేంద్రంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యాలయాల్లో ఫైళ్ల చలనం నుంచి పనుల కేటాయింపు వరకు భర్తల జోక్యం కనిపిస్తోందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.ఈ నేపథ్యంలో మహిళా నాయకత్వానికి నిజమైన అవకాశమివ్వాలన్న డిమాండ్ బలపడుతోంది. మహిళలకు కేటాయించిన సీట్ల ఉద్దేశం వారి సాధికారత, స్వతంత్ర నిర్ణయాధికారం ఆచరణలోకి రావాలంటే పరోక్ష పాలనకు అడ్డుకట్ట వేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికార యంత్రాంగం కూడా ఈ అంశంపై కఠినంగా వ్యవహరించాలన్న సూచనలు వినిపిస్తున్నాయి.మొత్తానికి, ఈసారి నుంచైనా పతి పంద మారుతుందా? గ్రామ పాలన పూర్తిగా మహిళా నేతల చేతుల్లోకి వస్తుందా? అన్న ప్రశ్నలకు సమాధానం కాలమే చెప్పాల్సి ఉంది. అయితే గ్రామాల్లో కొనసాగుతున్న చర్చ మాత్రం మహిళా నాయకత్వంపై కొత్త అంచనాలను రేకెత్తిస్తోంది.

## డ్రగ్ ఫ్రీ ఇండియా ర్యాలీకి వేలాదిగా తరలి వచ్చిన విద్యార్థులు





జనవరి 8 సూర్యాపేట (నిజం చెపుతాం)జిల్లా ప్రిన్సిపల్ సెషన్ జడ్జి లక్ష్మ శారద, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కే నరసింహ విద్యార్థులు బంగారు భవిష్యత్ నిర్మించుకునేందుకు కలలను కని వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలని జిల్లా ప్రిన్సిపల్ సెషన్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ లక్ష్మ శారద అన్నారు.జాతీయ యువజన దినోత్సవం లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట పట్టణంలో ని కోర్ట్ భవనం నుండి సంతోష్ బాబు చౌరస్తా మీదుగా పి ఎస్ ఆర్ సెంటర్ నుండి పోస్ట్ ఆఫీస్ మీదుగా జూనియర్ కళాశాల వరకు డ్రగ్ ఫ్రీ ఇండియా అవగాహనా ర్యాలీలో జిల్లా ఎస్పి కే నరసింహ, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి జిల్లా ప్రిన్సిపల్ సెషన్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ లక్ష్మ శారద పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో జిల్లా జడ్జి మాట్లాడుతూ డ్రగ్స్ అనే మహమ్మారి చాప కింద నీరులా వ్యాపించి యువత జీవితాలను నిర్వీర్యం చేస్తుందని వాటిని సమాజం నుండి నిర్మూలించేందుకు జిల్లాలోని పరిపాలన, పోలీస్, న్యాయ శాఖలు కృషి చేస్తున్నాయని అన్నారు.

డ్రగ్స్ ఉపయోగించడం వల్ల మనసు,శరీరం,వ్యక్తిత్వం నిర్వీర్యం చెంది తప్పుడు పనులు చేసేలా ప్రేరేపిస్తాయని వాటి వల్ల మనకి ఎలాంటి ఉపయోగం లేదని ఆరోగ్యానికి హానికరం అని మాదకద్రవ్యాలు, గంజాయి లాంటి వాటిని తయారు చేసిన, రవాణా చేసిన, సేవించిన,అమ్మినా, కొనుగోలు చేసిన, తెలియక చేసిన నేరమవుతుందని ఎన్ డి ఎస్ ఏ యాక్ట్ ప్రకారం నేరమవుతుందని బయటికి రావడానికి కూడా బెయిల్ కూడా ఇవ్వకుండా శిక్షలు విధించడం జరుగుతుందని, 20 సంవత్సరాల నుంచి యావజీవ శిక్ష పడేలా కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు.మాదకద్రవ్యాలు తెలియక చేదించిన,బానిసైన వారి కొరకు రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి డాక్టర్ల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించి వారిని మాదకద్రవ్యాల నుండి బయట పడేసి యధావిధిగా జీవితం కొనసాగించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ న్యాయ సహాయం చేస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

జీవితంలో స్నేహితుల పాత్ర చాలా గొప్పదని జయాల్లో,అపజయాల్లో నేనున్నానంటూ వెన్ను తట్టే మంచి స్నేహితులు ఉంటే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని, అదే తప్పుడు స్నేహం అలవాటు అయితే చెడు మార్గాలలో వెళ్లి జీవితాలను నాశనం అవుతాయని తెలిపారు.

మాదకద్రవ్యాలు పాఠశాలలో, కళాశాలలో చాక్లెట్స్ రూపంలో తయారుచేసి డ్రగ్స్ కు యువత ఎడిక్ట్ అయ్యేలా చేసి డ్రగ్స్ కు అలవాటు పడి తప్పుడు మార్గాలలో నేరాలు చేసేలా ప్రేరేపిస్తున్నారని వాటి నుంచి మనం ముందుగానే మేల్కొని చుట్టుపక్కల ఎక్కడైనా మాదకద్రవ్యాలు కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని డ్రగ్ ఫ్రీ సూర్యాపేట నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు..ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు, ఫస్ట్ ఎడిషనల్ జూనియర్ జడ్జి అపూర్వ రవళి, సెకండ్ ఎడిషనల్ జూనియర్ జడ్జి మంచాల మమత,బార్ అసోసియేషన్ చైర్మన్ లింగయ్య, సెక్రటరీ రాజు,ఆర్ డి ఓ వేణుమాధవ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా అధికారులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు హాజరైనారు.

## గారకుంట తండా గ్రామపంచాయతీ మొదటి గ్రామసభ

**- గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చిన సర్పంచ్ అరుణ రమేష్**



గరిడేపల్లి జనవరి 8 (నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గారకుంట తండా గ్రామంలో మొదటి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గురువారం రోజు జరిగిన ఈ గ్రామ సభలో గ్రామ ప్రథమ పౌరురాలు బానోతు అరుణ రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలైన తాగునీటి, డ్రైనేజీ సిసి రోడ్లు స్ట్రీట్ లైట్లు వీధి కుక్కలు కోతుల బెడద లాంటి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే (మంత్రి) సహకారంతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభలో ఉపసర్పంచ్ గౌతమి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.నా.

## పాఠశాలకు మైకును బహూకరించిన మాజీ సర్పంచ్

గరిడేపల్లి జనవరి 8 (నిజం చెపుతాం)గరిడేపల్లి మండలం సర్వారం ప్రాథమికోన్నత పాఠశాల యందు గుమ్మడెల్లి అంజయ్య(ఎక్స్ సర్పంచ్) 20,000 రూపాయల విలువ గల మైక్ సెట్ ను పాఠశాలకు బహూకరించడం జరిగింది. అందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో దాత గుమ్మడెల్లి అంజయ్య (ఎక్స్ సర్పంచ్), గుమ్మడెల్లి వెంకన్న (మెకానిక్ ), సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కందుల పద్మ నాగిరెడ్డి, ఏఏపిసి చైర్మన్ సిద్ధం త్రివేణి, ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు, ఉపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు, డి.మల్లారెడ్డి, ఎం.గోవిందు,



బి.సైదులు, అంగన్వాడీ టీచర్ వంశీ ప్రియ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఊరుకొండ పేటలో వీధిలైట్ల ఏర్పాటు

**- సర్పంచ్ అబ్దుల్ రషీద్**

ఊర్కొండ జనవరి 8 నిజం చెపుతాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం

ఊర్కొండపేట గ్రామ అభివృద్ధిలో భాగంగా ఊర్కొండపేట గ్రామపంచాయతీలో మరో ముందడుగు పడింది.స్థానిక సర్పంచ్ అబ్దుల్ రషీద్ చొరవతో గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు కార్యక్రమం గురువారం విజయవంతంగా పూర్తయింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సహదేవ్, తప్పెట సునంద,నాయకులు అజహర్, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- మండల పశు వైద్యాధికారి డాక్టర్ జెసి క్రాంతి**

సంగారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 8 నిజం చెబుతాం రైతులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశువులలో వచ్చే వ్యాధుల నివారణ అలాగే పునరుత్పత్తి సమస్యలు వివరించుకోవాలని నారాయణఖేడ్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ జెసి క్రాంతి అన్నారు గురువారం నాడు మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి తగిన మందులను అందించారు ఈ సందర్భంగా గర్భకోశ వ్యాధులు పశువుల పోషణ సకాలంలో అందించే రోగ నిరోధక టీకాలు మరియు కృత్రిమ గర్భాదారణ టీకాలు మరియు లింగ నిర్ధారణ టీకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడలను పరిశీలించి నెట్టల



నివారణ మందులను వేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె సిద్దు ఉపసర్పంచ్ విజయేందర్ రెడ్డి గ్రామ పెద్దలు గోపాలమిత్ర సూపర్వైజర్ తుక్కారెడ్డి వి ఏ సూర్యకాంత్ గోపాల్ మిత్రులు కే నారాయణ సిహెచ్ మల్లేశం ఏ సాయిలు పి సంతోష్ కుమార్ పాడి రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం, టీ పాలెం,గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం విజయవంతం

తిరుమలాయపాలెం జనవరి 8 నిజం చెప్పుతాం న్యూస్,, తిరుమలాయపాలెం గ్రామంలో ఈనెల 2 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు 7 రోజులపాటు శీతాకాల ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం మైభారత్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ భానుచందర్ గారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత పాత్ర గురించి వివరించారు. దేశాభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించే విధంగా నేటి యువత భాగస్వాములు కావాలన్నారు . వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా జరుగుతున్న ప్రతి అంశంలో వీరి పాత్ర గణనీయంగా ఉండాలని పేర్కొన్నారు. ఒక లక్ష్యంతో క్రమశిక్షణతో ముందుకు సాగితే సాధించలేనిది ఏమీ లేదని వెల్లడించారు. ఖమ్మం ఎస్ ఆర్ బి జీ ఆన్ ఆర్ కళాశాల ఎకనామిక్స్ ప్రొఫెసర్ లక్ష్మణ్ రావు గారు మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక దృక్పథన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రవి శంకర్ మాట్లాడుతూ శ్యామలాదేవి గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ ఈ క్యాంపు విజయవంతంగా చేయడాన్ని అభినందించారు. శ్రీ రామ కుమారస్వామి మాట్లాడుతూ కాస్మిక్ వ్యాలీలో పర్వతారోహణ చేస్తూ ప్రకృతితో మమేకమై చాలా ఆనందించారని తెలిపారు. సోషల్ అసిస్టెంట్ శ్రీమతి శ్రీదేవి జడ్పిహెచ్ఎస్ తిరుమలాయపాలెం, మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల క్రమశిక్షణ తనకు ఎంతో నచ్చింది అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్యామలాదేవి మాట్లాడుతూ ప్రిన్సిపల్ గారి తోడ్పాటు, హెడ్మాస్టర్ గారి తోడ్పాటు పాఠశాలలో చక్కని వసతులు కల్పించి ఎలాంటి అవాంతరాలు లేకుండా ఈ ప్రోగ్రాంను వెన్నంటి ప్రోత్సహించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తిరుమలాయపాలెం గ్రామ సర్పంచ్ సుజాత గారు మాట్లాడుతూ ఖమ్మం మహిళా కళాశాల విద్యార్థులు మా గ్రామంలో చాలా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహించి క్రమశిక్షణతో నిలిచి, ఏడు రోజుల శిబిరం తర్వాత విజయవంతంగా ఖమ్మం వెళ్లడం మాకు ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్ గారు ఎన్ఎస్ఎస్ విద్యార్థులని ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ భానోత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ లో నేర్చుకున్న




విషయాలు తమ జీవితంలో ఉపయోగించుకొని చక్కటి యువతగా ఎదగాలని అన్నారు. హెడ్ మాస్టర్ విజయ కుమారి గారు ఖమ్మం మహిళా కళాశాల పూర్వ విద్యార్థి కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మా చీరూ విద్యార్థులతో క్యాంప్ మొదటిరోజు రాత్రి విద్యార్థులతో ఉండి పాఠశాలలో చక్కని వసతులు కల్పిస్తూ రోల్ మోడల్ గా ఉన్నారని కొనియాడారు. తిరుమలాయపాలెం స్పెషల్ క్యాంపు ఎలాంటి ప్రాబ్లమ్స్ లేకుండా చక్కగా కొనసాగిందని, వాలంటీర్లు చక్కగా మాట్లాడారని ఏడు రోజుల క్యాంపు విషయాలు చక్కగా వివరించారని కొనియాడారు. పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ , సర్వే , ప్లాస్టిక్ అవేర్నెస్ ర్యాలీ, చెట్లను పెంచాల్సిన ఆవశ్యకత, గ్రామంలో చెత్త తొలగించడం, బాల్య వివాహాల రద్దు,పర్వతారోహణ గ్రంథలయం, దేవాలయం పరిశుభ్రం చేయడం ఇవన్నీ చక్కగా చక్కటి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. అనంతరం విద్యార్థులు స్కిట్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆడపిల్లల చదువు ఎంత ముఖ్యమో స్కిట్లో వివరించారు స్వాతి, స్పందన , అమృత, చందన పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో టోనీ, స్వాతి, పల్లవి, లావణ్య పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్యామలాదేవి మరియు రామ కుమారస్వామి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం జువాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రవిశంకర్, తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ రమేష్ , రామారావు, శ్రీనివాసరావు ,రాజేష్ , వెంకన్న, శ్రీను, జానకిరామ్ ప్రసాద్ , సత్యనారాయణ, విజయ, వీరన్న , తిరుమలాయ పాలెం హెడ్మాస్టర్ శ్రీమతి విజయ కుమారి, అధ్యాపకులు, గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముండ్ల చెట్ల తొలగింపు

**- కాట్రం తాండ సర్పంచ్ శాంతి నంద్యా నాయక్..**

మాడ్గుల జనవరి 08( నిజం చెపుతాం): ఎన్నికల ముందు తండావాసులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నానని మండల పరిధిలోని కాట్రాం తాండ సర్పంచ్ శాంతి నంద్యా నాయక్ అన్నారు.ఈ మేరకు గురువారం ఇటీవల నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో కాట్రాం తాండ నుండి నాగిళ్ళ బిటి రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముండ్ల కంప చెట్ల తొలగింపు పనులను ఆమె గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో కలిసి జెసిబి సహాయంతో చెట్ల తొలగింపు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే 5 యేడ్లలో తాండను అన్ని రకాల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి, భారత్ అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిన్ పద్మా రెడ్డి,పిసిసి కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి ల సహకారంతో మండలంలోని కాట్రామ్ తండా గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతానని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్,పంచాయతీ కార్యదర్శి శ్రీలత, పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.




## నాటు నాటు రుచులతో ‘ఎల్లిపాయకారం ఎక్స్‌ప్రెస్ణ ప్రారంభం






**- నానక్‌రామ్‌గూడలో ఫుడ్ అవుట్‌లెట్ ప్రారంభించిన సెలబ్రిటీలు**

సోమాజిగూడ, జనవరి 8(నిజం చెప్తాం): హైదరాబాద్ నగరంలోని నానక్‌రామ్‌గూడలో ప్రముఖ ఆహార బ్రాండ్ ‘ఎల్లిపాయకారం ఎక్స్‌ప్రెస్ణ నూతన అవుట్‌లెట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సినీ, ఎంటర్టైన్మెంట్ కు చెందిన పలువురు సెలెబ్రేటీలు హాజరై సందడి చేశారు. ముఖ్యంగా ‘మసుదా’ సినిమా ఫేమ్ నటి బంధవి శ్రీధర్, ఐఫా అవార్డు విజేత, సంగీత దర్శకుడు కళ్యాణ్ నాయక్, బిగ్‌బాస్ 9 ఫైనలిస్ట్ డెమోన్ పవన్, మిస్ ఇండియా తెలంగాణ 2023 ఊర్మిళ చౌహాన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నూతనంగా ప్రారంభమైన ఈ ‘ఎల్లిపాయకారం ఎక్స్‌ప్రెస్ణ అవుట్‌లెట్‌లో సంప్రదాయ రుచులతో పాటు ఆధునిక శైలిలో తయారు చేసే వివిధ రకాల ప్రత్యేక వంటకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఫౌండఅబశ్రీశ్రీర్స్ గంగా విరాజ్ కోట, సాయిశ్రీ తెలిపారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేకమైన నాటురుచులను ఫాస్ట్ ఫుడ్ తరహాలో ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ‘ఎల్లిపాయకారం ఎక్స్‌ప్రెస్ణ - నానక్‌రామ్‌గూడ అవుట్‌లెట్ను సిద్ధి వినాయక ఫుడ్ ౘ బేవఅబశ్రీశ్రీరేజ్ కంపెనీ నుంచి ప్రారంభించినట్లు చెప్పారు. ఎల్లిపాయకారం, చికెన్ వేపుడు, ప్రాన్స్ ఘీ రోస్ట్, బిర్యానీ.. వంటి ఎన్నో రకాల ఫుడ్ ఐటమ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పరిశుభ్రత, నాణ్యతకు పెద్దపీట వేస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని నిర్వాహకులు స్పష్టం చేశారు. అన్ని రకాల ఈవెంట్స్ కి క్యాటఅబశ్రీశ్రీరింగ్ సర్వీస్ కూడా అందిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన అతిథులు, ఎల్లిపాయకారం ఎక్స్‌ప్రెస్ బ్రాండ్ భవిష్యత్తులో మరిన్ని శాఖలను ప్రారంభించి యువతతో పాటు కుటుంబాలకూ నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సెలబ్రిటీల సందడి, స్థానికుల ఉత్సాహంతో నానక్‌రామ్‌గూడలో జరిగిన ఈ ప్రారంభోత్సవం పండుగ వాతావరణాన్ని తలపించింది. కొత్త అవుట్‌లెట్ ప్రారంభంతో ఆ ప్రాంతంలోని ఫుడ్ లవర్స్‌కు మరో రుచికరమైన ఆప్షన్ అందుబాటులోకి వచ్చినట్లైంది.

## మురికి నీరుని పట్టించుకోని జిహెచ్ఎంసి.

శేరిలింగంపల్లి, జనవరి 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీదుబండ చౌరస్తా వద్ద భారీగా మురికి నీరు రోడ్లమీద ప్రవహించడంతో వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇదే అరుదైన సమయం అని రాంగ్ రూట్లో కూడా చాలామంది ద్విచక్ర వాహనదారులు వెళున్నారు, ట్రాఫిక్ సిబ్బంది కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. జిహెచ్ఎంసి అధికారులు వెంటనే ఈ మురికి నీరు సమస్యపై చర్యలు తీసుకోవాలని ఇక్కడున్న స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు , చిన్న తప్పిదమైన ఒక నిండు ప్రాణాన్ని తీస్తుందని ఇక్కడ స్థానికులు వాళ్ళ మాటల్లో చెప్పుకొచ్చారు.




## ప్రముఖ సినీనటి నివేతా పెతురాజ్ జూబ్లీహిల్స్‌లో విఅబశ్రీశ్రీకేర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను ప్రారంభించారు

**- భారతదేశంలోనే తొలి ‘సింగిల్-డే ఫేషియల్ ఆర్కిటెక్చర్ణ సెంటరు**

సోమాజిగూడ, జనవరి 8(నిజం చెప్తాం): భారతదేశంలో అడ్వాన్స్‌డ్ స్కిన్ ౘ ఎస్తేటిక్ కేర్ రంగంలో ప్రముఖ సంస్థ అయిన విఅబశ్రీశ్రీకేర్ హైదరాబాద్‌లో తన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఈ) ను ఘనంగా ప్రారంభించింది. ఇది అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన, ఆధునిక సాంకేతికతతో కూడిన వ్యక్తిగత స్కిన్ కేర్ సేవలను భారతదేశంలో అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది. సినీనటి నివేతా పెతురాజ్ మాట్లాడుతూ విఅబశ్రీశ్రీకేర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది స్కిన్ కావాల్సిన అని సదుపాయాలు ఇక్కడ ఉన్నాయి నేను నా గ్లామర్ విష్యంలో సుగర్ అసలు తీసుకొను అలాగే ఫ్యాట్ ఫుడ్ ఎమ్ తీసుకొను నాకు చేపల పులుసు అంటే చాలా ఇష్టం. చెన్నైలో విజయవంతమైన సిఓఈ అనంతరం హైదరాబాద్‌లో ఈ కేంద్రాన్ని ప్రారంభించిన విఅబశ్రీశ్రీకేర్, త్వరలో బెంగళూరులో కూడా తన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించనుంది. దక్షిణ భారతదేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో అత్యాధునిక ఎస్తేటిక్ సేవలను విస్తరించడమే విఅబశ్రీశ్రీకేర్ లక్ష్యం. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రముఖ సినీనటి నివేతా పెతురాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు, హెల్త్‌కేర్ నిపుణులు, ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్ మరియు మీడియా ప్రతినిధులు హాజరై, మెడికల్ ఆధారిత నైతిక ఎస్తేటిక్ చికిత్సలపై పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబించారు. విఅబశ్రీశ్రీకేర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా భారతదేశం లోనే తొలి ‘సింగిల్-డే ఫేషియల్ ఆర్కిటెక్చర్ణ ను పరిచయం చేసింది. ఒకరోజు చికిత్స విధానం, ఏడు అత్యాధునిక లేజర్ టెక్నాలజీలను త్రీ-డైమెన్షనల్ స్కిన్ ఆర్కిటెక్చర్ విధానంలో సమన్వయం చేస్తుంది. మొదటి రోజు నుంచే స్పష్టమైన ఫలితాలు, తదుపరి 90 రోజుల పాటు క్రమంగా మెరుగైన స్కిన్ టెక్స్చర్ మరియు గ్లో అందిస్తుంది. విఅబశ్రీశ్రీకేర్ గ్రూప్ వ్యవస్థాపకులు ౘ మేనేజింగ్ డైరెక్టర్ ఈ. కరోలిన్ ప్రభా ౧ భారతదేశంలో తొలి మహిళా ట్రైకాలజిస్ట్‌గా గుర్తింపు పొందిన ఆమె, 80కు పైగా క్లినిక్స్‌తో విఅబశ్రీశ్రీకేర్‌ను విజయవంతంగా నడుపుతున్నారు. సీఈఓ ముకుందన్ సత్యనారాయణన్, 22 సంవత్సరాలకు పైగా ట్రైకాలజీ, కాస్మెటిక్



సైన్సెస్, న్యూట్రాస్యూటికల్స్ మరియు వెల్‌నెస్ రంగాల్లో అనుభవంతో, పరిశోధన ఆధారిత ఆధునిక చికిత్సలను సంప్రదాయ వైద్య విజ్ఞానంతో సమన్వయం చేస్తున్నారు.ఈ సందర్భంగా విఅబశ్రీశ్రీకేర్ సీఈఓ ముకుందన్ సత్యనారాయణన్ మాట్లాడుతూ, “ప్రపంచవ్యాప్తంగా ఎస్తేటిక్ ప్రమాణాలు వేగంగా మారుతున్నాయి. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా, చర్మాన్ని పై చికిత్సలకే పరిమితం చేయకుండా, బహుళ-స్థాయిల్లో సమగ్రంగా పరిష్కరించే విధానాన్ని అందిస్తున్నాం” అని తెలిపారు. విఅబశ్రీశ్రీకేర్ వ్యవస్థాపకులు ఈ. కరోలిన్ ప్రభా రెడ్డి మాట్లాడుతూ, “మేము ప్రవేశపెట్టే ప్రతి టెక్నాలజీ గ్లోబల్ క్లినికల్ వాలిడేషన్, ఎఫ్డిఎ క్లియరెన్స్ మరియు నిరూపిత ఫలితాల ఆధారంగా ఎంపిక చేయబడింది” అన్నారు. వరల్డ్-క్లాస్ ఎస్తేటిక్ టెక్నాలజీలు విఅబశ్రీశ్రీకేర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అందుబాటులో ఉన్న ప్రధాన అంతర్జాతీయ టెక్నాలజీలు: ఐఎస్ఇఎంఇసిఓ త్రీడి డి9 ఎఐ స్కిన్ అనలైజర్ ౘ భారతదేశంలో తొలి ఎఐ ఆధారిత త్రీ డి స్కిన్ అనాలిసిస్, కెఉ ఎక్సెలెన్స్ స్కిన్ అనలైజర్ (కొరియా), డెర్మోస్కాన్ డిఎస్ఎంౘ4 కలరిమీటర్ (జర్మనీ), ఇన్‌మోడ్ ట్రిటాన్ ప్లాట్‌ఫామ్, ఆల్మా హార్మనీ ఎక్స్ఎల్ ప్రో, జీసిస్ డెన్సిటీ ఆర్ఎఫ్, లుట్రానిక్ హాలీవుడ్ స్పెక్ట్రా లేజర్, జీసిస్ అల్ట్రాసెల్ క్యూ ప్లస్ (హెచ్ఐఎఫ్యూ), ఎనర్జెట్ నీడిల్-ఫ్రీ ట్రాన్స్‌డెర్మల్ సిస్టమ్ గ్లోబల్ ఎస్తేటిక్ మ్యాప్‌పై భారతదేశం ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో, విఅబశ్రీశ్రీకేర్ భారతదేశాన్ని గ్లోబల్ ఎస్తేటిక్ రంగంలో మరింత బలంగా నిలబెడుతూ, ఇంటెలిజెంట్, కస్టమైజ్డ్ మరియు ఫలితాలపై ఆధారిత స్కిన్ ఆర్కిటెక్చర్‌కు కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతోంది. విఅబశ్రీశ్రీకేర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ౘ ఆధునిక అందానికి భవిష్యత్ దిశ..

## తుర్కయంజాల్ ని ఎల్బీనగర్ జోన్ లో కలపాలి

**-మున్సిపాలిటీ భాజపా అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి**

ఇబ్రహీంపట్నం, తుర్కయంజాల్ జనవరి 8 (నిజం చెపుతాం)-: తుర్కయంజాల్ మున్సిపాలిటీ నీ అస్తవ్యస్తం చేస్తూ 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న శంషాబాద్ జోన్ లో విలీనం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తుర్కయంజాల్ ను సర్కిల్ గా ప్రకటించి, ప్రజా అవసరాల దృష్ట్యా దగ్గరగా ఉన్న ఎల్బీనగర్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు. దాదాపు లక్ష ఓటర్లు ఉన్న తుర్కయంజాల్ ను నాలుగు డివిజన్ లుగా ఏర్పాటు చేయాలన్నారు. అధికారుల




అవగాహన లోపంతో 75 వేల ఓటర్ల తో తొర్రూరు డివిజన్ గా, 25 వేల ఓటర్ల తో తుర్కయంజాల్ ను డివిజన్ గా చేసి ఆదిభట్ల సర్కిల్ లో కలపడంతో తుర్కయంజాల్ ప్రజలు తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే, ఇతర అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తుర్కయంజాల్ ను సర్కిల్ చేస్తూ జీవో జారీ చేసి ఎల్బీనగర్ జోన్ లో కలపాలని, లేదంటే రాబోయే రోజుల్లో నిరసనలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

# గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ లో అక్రమాలు అవినీతిపై మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి ఫిర్యాదు చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు...

**- పూల మార్కెట్లో సుమారు 60 మంది బయట వ్యక్తులకు కమిషన్ లైసెన్సులు జారీ...**

**- కూరగాయల మార్కెట్లో 20 అక్రమంగా జీవో 260 కి విరుద్ధంగా లైసెన్సులు జారి...**

**- విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి...**


KHAIRATABAD DISTRICT CONGRESS COMMITTEE
64 - KARWAN ASSEMBLY, TS
BIJJA DURGA PRASAD
PRESIDENT
GUDIMALKAPUR DIVISION

గండిపేట్, జనవరి 08 (నిజం చెపుతాం): గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ లో భారీగా అక్రమాలు, అవినీతిపై మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కీ స్థానిక కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. గుడిమల్కాపూర్ మార్కెట్లో ఇటీవలే భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలోని మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కి స్థానిక గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షుడు బి. దుర్గాప్రసాద్ తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. గుడిమల్కాపూర్ వ్యవసాయ పూల మార్కెట్ లో కమిటీ చైర్మన్, సభ్యులు, మార్కెట్ ఇన్చార్జి కార్యదర్శి తో కలిసి అక్రమంగా 60 మంది బయటి వ్యక్తులకు కమిషన్ లైసెన్సు లు జారీ చేశారు. అయితే మార్కెట్లో అసలు స్థలం లేని చోట అక్రమంగా లైసెన్సులు జారీ చేయడం జరిగిందని వారు ఆరోపించారు. మార్కెట్లో ఇప్పటికే తీవ్రమైన ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని దీనివల్ల రైతులు స్థానిక వ్యాపారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా కూరగాయల మార్కెట్లో కూడా 20 అక్రమంగా జీవో (260) కి విరుద్ధంగా లైసెన్సులు ఇవ్వడం జరిగిందని మార్కెట్లో భద్రత నిర్వహణ, రోడ్లు, మరియు స్ట్రీట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు. అక్రమ లైసెన్సులను వెంటనే రద్దుచేసి సమగ్ర విచారణ జరిపించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని మార్కెట్లో మౌలిక సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలని వారు మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కి విన్నవించినట్లు వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు సంతోష్ గౌడ్ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

# బీసీ రక్షణ చట్టం చేయాలి...

**బీసీ ఇంటలెక్చువల్ ఫోరం,బీసీ పొలిటికల్ ఫ్రంట్ డిమాండ్.**



సోమాజిగూడ, జనవరి 8(నిజం చెప్తాం): భారతదేశంలోనే అత్యధిక బీసీ జనాభా కలిగిన రాష్ట్రం తెలంగాణలోనే అనౌతక్షణమే బీసీ రక్షణ చట్టం రూపొందించాలని ౌరాజ్యాంగ హక్కులను పరిరక్షించాలనౌ లేకపోతే రాజ్యాంగ ఆత్మ ఘోషిస్తుందనౌ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం,బీసీ పొలిటికల్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశానికి బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఐఏఎస్ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూౌరాష్ట్రవ్యాప్తంగా బీసీలపై అక్రమ దాడులు చేస్తూ వివక్షతకు గురి చేస్తున్న అగ్రకులాలపై బీసీ రక్షణ చట్టం రూపొందించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారౌ42% బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చిన తర్వాతే మునిసిపాలిటీ,ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ౌలేనిపక్షంలో రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరిక జారీ చేస్తున్నాంౌఈనెల 31 నుండి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న తరుణంలో అఖిలపక్షన్ని, బీసీ సంఘాలను ప్రధానమంత్రి తో సమావేశం ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తూన్నారౌ2009లో విద్య రంగంలో 25% రిజర్వేషన్లు అమలు చేయాలని చట్టం చేసిన నేటికి అమలు చేయకుండా కార్పోరేట్ శక్తులకు తలొగ్గి బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగాల్లో 42 శాతంకుచట్టం చేయకుండా నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. బీసీ లపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ తరహాలోనే బీసీ రక్షణ చట్టంలో పొందుపరిచి ఆంధ్ర ప్రదేశ్ లో మాదిరిగా ముసాయిదా చట్టం తెలంగాణ లో రూపొందించాలని వారు కోరారు. నీటి ప్రాజెక్టుల పేరా లక్షల కోట్లు కుంభకోణాలకు పాల్పడుతూ బీసీల పై వివక్ష చూపుతున్నారని బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటులో నిర్లక్ష్య వైఖరిని,బడ్జెట్ కేటాయించిన అమలు చేయక పోవడం తదితర అంశాలపై భవిష్యత్ కార్యక్రమం రూపొందించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు ప్రకటించారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్ ,రాష్ట్ర కన్వీనర్లు బైరు శేఖర్ గంగపుత్ర,అంబాల నారాయణ గౌడ్ ,యెలికట్టే విజయకుమార్ గౌడ్, ఎర్రమాదు వెంకన్న నేత, గనం నరసింహ కుర్మ, గోలి యాదగిరి రజక, పొన్నం దేవరాజ్ గౌడ్ బీసీ న్యాయవాదులు జేఏసీ చైర్మన్, చెన్న శ్రీకాంత్ నేత,సురేష్ ఆనంద్,శంకర్ గంగపుత్ర, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# కొండ విజయ్ చే స్పందన సేవా సంస్థ వారికి ఐడి కార్డుల పంపిణీ..



శేరిలింగంపల్లి,జనవరి 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – హెూప్ ఫౌండేశన్ ఫౌండర్ చైర్మన్ కొండ విజయ్ స్పందన సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి చేతుల మీదుగా స్పందన సేవా సంస్థ అధ్యక్షులు కొమ్ముల శ్యామ్ ఆధ్వర్యంలో నూతనంగా జాయిన్ అయినా వారందరికీ ఐడి కార్డ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండ విజయ్ మాట్లాడుతూ స్పందన సేవా సంస్థ కార్యక్రమాలు బాగున్నాయని మరింత సేవ చేయడానికి, ఆహార పంపిణీ కొరకు కిరాయి వాహనాలపై ఆధారపడే సంస్థ కొరకు త్వరలోనే ఓమ్ని లాంటి బండి కొని పెడతానని హామీ ఇవ్వడం జరిగింది. వారికి ఈ సందర్భంగా సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు సంస్థ సభ్యులు తెలియజేశారుఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ. షేక్ సలీం,ట్రెజరర్. అలిగే వినోద్, బేగారి ఆనంద్,రాంబాబు, రవి, అశోక్, లాలూ ప్రసాద్, మల్లేష్ యాదవ్, షేక్ హాజీ, పెండ్యాల ప్రశాంత్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సదర్మాట్ బ్యారేజీ మిగిలి ఉన్న పనులు తక్షణమే పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జనవరి 08(నిజం చెపుతాం)మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న సదర్మాట్ బ్యారేజీకి సంబంధించిన మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ సదర్మాట్ బ్యారేజీని పరిశీలించారు. త్వరలో బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యారేజీ ఆయకట్టు మీద రహదారి పనులు పూర్తి చేయాలని తెలిపారు. బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తయిందని, మిగిలి ఉన్న పనులను కూడా ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు ఎస్పీ సాయి కిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ అధికారులు, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన ప్రముఖ న్యాయవాది అజారుద్దీన్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జనవరి 08(నిజం చెపుతాం)మైనార్టీల సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన అబ్దుల్ కలాం ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది మహమ్మద్ అజరుద్దీన్ గురువారం హస్తం పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిన్ను,ఖాదర్ పాషా, సయ్యద్ బదర్, మహమ్మద్ ఖుద్దుస్,నుస్రత్, షాహీద్, సయ్యద్ జహీర్, ఖైసర్, రియాజ్, మజారుద్దీన్, రహీమ్ ఉద్దీన్, యూనస్, అర్షద్, జహీద్, ముజాహిద్, అహ్మద్, జహీర్, అహ్మద్, ఇసాక్, నజాం, వాజీద్, ఇసాక్, ఇల్యాస్, అఫ్రోజ్, ఫెరోజ్, అయాన్ ఖాన్, యూసుఫ్, రయిస్, అన్వర్, కలీమ్, మోయిన్, పాషా, అక్తర్, అలీమ్, సల్మాన్, అద్నాన్, సలీమ్, అహ్మద్, సోహెల్, జాకీర్, షాకీర్, లతీఫ్, నసీర్, అబ్దుల్ రెహమాన్, సమీర్, సయ్యద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షమ సమితి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం ఉ గల్ఫ్ కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ!!



జన్నారం, జనవరి 08,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామంలో ఈరోజు రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షమ సమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని అధ్యక్షులు ఉప్పు తిరుపతి తెలిపారు.అదేవిధంగా గ్రామపంచాయతీ నూతన కార్యవర్గానికి సన్మానం నిర్వహించడంతో పాటు గల్ఫ్ కమిటీ క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వ్యవస్థాపకులు సేపూరి గోపాల్ మాట్లాడుతూ.. మా కమిటీ ఏర్పడి నుండి ఆపదలో ఉన్న కార్మికులకు సహాయం చేస్తున్నాము రాబోయే రోజుల్లో చేస్తాము కానీ ప్రభుత్వం నుండి గల్ఫ్ కార్మికులకు ఏలాంటి సహాయం అందడం లేదని ఈసారన్న గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గల్ఫ్ కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ వ్యవస్థాపకులు సేపూరి గోపాల్,అధ్యక్షులు ఉప్పు తిరుపతి,జనరల్ సెక్రటరీ జాలపెల్లి మల్లారెడ్డి,మీడియా ప్రతినిధి శివనూరి శ్రీనివాస్,సలహాదారులు ఒడ్డెటి రమేష్,సభ్యులు బర్ల నాగేష్,పులిశెట్టి భగత్,కుంట రామన్న,ఉప్పు నరేష్,ఉప్పు సతీష్,నీరటి కిషన్,కంచర్ల గంగన్న,ఉప్పు సురేష్ గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భీమ్ ఆర్మీ నిర్మల్ పట్టణ అధ్యక్షులుగా బూడుదల రాజేశ్వర్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జనవరి 08 (నిజం చెపుతాం భీమ్ ఆర్మీ నిర్మల్ పట్టణ అధ్యక్షులుగా శ్రీ బూడుదల రాజేశ్వర్ నీ రాష్ట్ర కమిటీ మరియు జిల్లాకమిటీ ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవారం విశ్రాంతి భవనం ఉద్యమ లక్ష్యలను మరింత పటిష్టం చేయడానికి మరియు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు భీమ్ ఆర్మీ అండగా ఉంటుంది మరియు మీరు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాన్షీరామ్ ఆశయాలకు కట్టుబడి మహనీయుల అడుగుజాడల్లో నిజాయితీగా చిత్తశుద్ధిషో పనిచేస్తారని నిర్మల్ పట్టణంలోని అన్ని వార్డుల కమిటీ వేసి బీమ్ ఆర్మీ ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఉద్యమానికి కట్టుబడి ఉండగలరు ఈ యొక్క నియామక పత్రాన్ని భీమ్ ఆర్మీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు దాసరి శివ అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నిగులాపు లింగన్న నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు కృష్ణ స్వామి పాల్గొన్నారు

# నూతన సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం!!



జన్నారం,జనవరి 08,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన మాదిగ బిడ్డలు,సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్ మాట్లాడుతూ గెలిచిన అభ్యర్థులు గ్రామ పంచాయితీలను అభివృద్ధి చేయాలనీ,రానున్న రోజుల్లోనే ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో మాదిగ సోదరులు పోటీలో ఉండాలని వారు అన్నారు.గెలిచిన వారు..జిల్లపెల్లి గోపాల్ సర్పంచ్(రోటిగూడ),శ్రీపెల్లి రాజన్న ఉప సర్పంచ్(వెంకటాపూర్),ముడుగు ప్రవీణ్ వార్డు సభ్యులు(పోనకల్),దుమాల్ల అమూల్య-ప్రవీణ్ వార్డు సభ్యులు (పోనకల్),కొత్తూరి నర్సవ్వ వార్డు సభ్యులు(రేండ్లగూడా),కోనే శంకర్ వార్డు సభ్యులు(రోటిగూడ),ముల్లంగిరి మల్లేష్ వార్డు సభ్యులు(రోటిగూడ),కొండుకూరి సురేష్ వార్డు సభ్యులు(చింతగూడ),శ్రీపెల్లి అంజన్న వార్డు సభ్యులు(కలమడుగు),ముల్కల్ల నర్సయ్య వార్డు సభ్యులు (కిష్టాపూర్),కొల్లూరి రాజన్న వార్డు సభ్యులు (కిష్టాపూర్).ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బచ్చల కృష్ణ,సీనియర్ నాయకులు మామిడిపెల్లి ఇంద్రయ్య,దుమాల్ల రమేష్,దుమాల్ల రాజాలింగు,మంద రాజేష్,కొండుకురి ప్రశాంత్,మాల్యాల రాజయ్య,ముల్కల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మండల కేంద్రంలో ఘనంగా సీఎం కప్ ర్యాలీ.




జనవరి 8 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఈ సంవత్సరం నిర్వహించే సీఎం కప్ ర్యాలీని నర్సాపూర్ జి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి మరియు తహసిల్దార్ శ్రీకాంత్ గారలు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే గొప్ప సంకల్పంతో సీఎం కప్ ను నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో పుష్పలత గారు మరియు మండల విద్యాధికారి సాయన్న గారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న క్రీడాకారులు, వివిధ క్రీడాంశాలలో పాల్గొనడానికి పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆకాంక్షించారు. ర్యాలీ తదనంతరం మనవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ గణేష్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర కుమార్, ఫిజికల్ డైరెక్టర్ దర్శనం దేవేందర్, ఉపాధ్యాయులు భూమేష్ తోపాటు, వివిధ పాఠశాలల పీఈటీలు, విద్యార్థులు, యువకులు మొదలగువారు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# విద్యార్థులు సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**- సీఎం కప్ క్రీడాజ్యోతి (టార్చ్) ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జనవరి 08 (నిజం చెపుతాం) విద్యార్థులంతా సీఎం కప్ పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు సీఎం కప్ భారీ క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లాకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో చదువుతో పాటు క్రీడలకు సమప్రధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు, రూరల్ టు గ్లోబల్ అనే నినాదంతో సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలవడమే ముఖ్యం కాదని, క్రీడల్లో పాల్గొనడమే అత్యంత ముఖ్యమని వివరించారు. ఈ పోటీలలో జిల్లా విద్యార్థులు అధిక సంఖ్యలో తమ పేర్లను నమోదు చేసుకొని, పోటీలలో పాల్గొనాలని సూచించారు. రెండవ ఎడిషన్ సీఎం కప్ పోటీలను, ఈనెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు గ్రామీణ స్థాయి, 28 నుంచి 31 తేదీలలో మండల స్థాయి, ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నియోజకవర్గాల స్థాయి, 10 వ తేది నుంచి 14 వ తేదీలలో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడంతోపాటు, రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 26వ తేదీల మధ్యలో నిర్వహించబడతాయని అన్నారు. 44 క్రీడాంశాలలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తుందని వివరించారు. గత సీఎం కప్ పోటీలలో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబరిచి ఎన్నో పతకాలను సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు, వ్యక్తిత్వ వికాసం అలవరుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను క్రీడల్లో ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కూడా క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ఆటలు ఆడేందుకు వీలుగా మరమ్మత్తులు చేయడంతో పాటు, సుందరీకరణ, అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. అవసరమైన నిధులతో స్టేడియం ప్రధాన గేటును ఏర్పాటు చేయడంతో పాటు, మరిన్ని మౌలిక వసతులను కల్పిస్తామని తెలిపారు. రాజస్థాన్ లో జరిగిన ఖేలో ఇండియా పోటీలలో యోగ పోటీలలో కాంస్య పథకాన్ని సాధించిన దిలీప్ ను ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానించి, పతకం, జ్ఞాపికలను బహుకరించారు. శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులంతా చిన్ననాటి నుంచి చదువుతోపాటు క్రీడలకు కూడా సమానమైన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. సీఎం కప్ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. క్రీడలను జీవితంలో తమ కెరీర్ గా ఎంచుకోవచ్చు అని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా పేరు సంపాదించిన పలువురు భారతదేశ క్రీడాకారుల విజయాలను ఉదహరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఉద్యోగాల ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం స్టేడియంలో సిద్ధం చేసిన పిల్లల ఉద్యానవనాన్ని, అందులో ఏర్పాటుచేసిన పిల్లల ఆట వస్తువులను పరిశీలించారు. పిల్లలకోసం అందుబాటులోకి తెచ్చిన పార్కు బాగుందని కితాబిచ్చారు. మరింత పచ్చదనం పెట్టడంతో పాటు, మరిన్ని అటవస్తులు ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియం పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డీఈఓ భోజన్న, సిపిఓ జీవరత్నం, మైనార్టీ సంక్షమ అధికారి మోహన్ సింగ్, ఎల్డీఎం రామ్ గోపాల్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

నేరడిగొండ జనవరి 08 నిజం న్యూస్, ప్రతినిధి:

నేరడిగొండ మండలంలోని రోల్ మామడ గ్రామానికి చెందిన జంగిలి అజయ్ కుమార్ కి మంజూరు అయిన రూ. 45,000 మరియు తాంసి మండలంలోని హాసనపూర్ గ్రామానికి చెందిన గోక రవలి రెడ్డి కి మంజూరు అయిన రూ. 24,000/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఈరోజు నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, అనారోగ్యం కారణం వల్ల ప్రైవేట్ ఆస్పత్రిలో ఖర్చు అయినటువంటి బిల్లును తీసుకొని తమను సంప్రదించినచో వారికి తప్పకుండా సీఎం రిలీఫ్ ఫండ్ రిలీజ్ చేస్తానని చెప్పారు.





# బి పి సి ఎల్ సోపి నగర్ పెట్రోల్ పంపులు తీవ్ర అవకతవకలు ప్రజల భద్రతతో చెలగాటం?





జనవరి 8( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ పట్టణంలోని బీపీసీఎల్ సోప్ నగర్ పెట్రోల్ పంపు వద్ద ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యాలు లేకపోవడంతో పాటు ఇంధన సరఫరా లో జరిగే తీవ్రమైన తప్పిదాలు ప్రజల ఆస్తులకు ముప్పుగా మారిందని నిర్మల్ పట్టణ ఉపాధ్యక్షులు బిజెపి నాయకులు ఒల్లెపు తిరుపతి తీవ్ర ఆరోపణలు చేశారు ఈరోజు పెట్రోల్ పంపులు పెట్రోల్ కొట్టించుకున్న ఒక ఫోర్ వీలర్ కార్ వాహనంలో పెట్రోల్ కు బదులు పొరపాటున డీజిల్ పోసిన ఘటన తీవ్ర కలకలం రేపింది అత్యవసర అవసరంతో హైదరాబాదుకు బయలుదేరిన వాహనం మార్గమధ్యంలోనే ఆగిపోవడంతో వాహనదారుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు చివరకు ఆ వాహనాన్ని ఆటోకు తాడు కట్టుకొని లాగుతూ తిరిగి పెట్రోల్ పంపుకు తీసుకు రావలసిన పరిస్థితి ఏర్పడింది ఈ సంఘటనపై స్పందించిన ఒల్లెపు తిరుపతి మాట్లాడుతూ ఇది కేవలం నిర్లక్ష్యం కాదు ప్రజల భద్రతపై జరిగిన నేరం అని ఇలాంటి తప్పిదాల వల్ల ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు కనీస సౌకర్యాలు లేవు నిబంధన ఉల్లంఘన ఈ పెట్రోల్ పంపులు డ్రెస్ కోడ్ పాటించకపోవడం ప్రజలకు తప్పనిసరిగా ఇవ్వాల్సిన గాలి మంచినీరు కనీస సౌకర్యాలు సదుపాయాలు వంటి చాలా రోజులుగా అందుబాటులో లేకపోవడం స్పష్టమైన నిబంధనల ఉల్లంగనగా తిరుపతి పేర్కొన్నారు మేనేజర్ సంచలన వ్యాఖ్యలు ఈ అంశంపై పెట్రోల్ పంపు మేనేజర్ రాథోడ్ ప్రకాష్ సెల్స్ మేనేజర్ ను ప్రశ్నించగా ఈ సమస్యలు చాలాకాలంగా ఉన్నాయని మేము పలుమార్లు పై అధికారులకు తెలియజేశాం కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని ఆయన వెల్లడించారు అంతేకాకుండా ఈ నిర్లక్ష్యనికి బాధ్యుడిగా లక్ష్మణ్ అనే జిసిసి మేనేజర్ పేరు నేరుగా పేర్కొనడం జరిగింది పరిస్థితి తీవ్రతను తెలియజేస్తుంది ప్రజల ఆగ్రహం వెంటనే చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ చేశారు ఇంధనమే తప్పుగా పోస్తే వాహనాలు పాడవుతాయి ప్రాణాలు పోయే ప్రమాదాలు ఉంటుంది అధికారులు వెంటనే స్పందించాలి అని వారు డిమాండ్ చేస్తున్నారు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు ఈ మొత్తం ఘటనపై ఆయిల్ కంపెనీ అధికారులు పౌర సరఫరాల శాఖ జిల్లా యంత్రాంగం తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రజలు కష్టపరిహారం చెల్లించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్

గుడిహత్నూర్ జనవరి 8 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)గుడిహత్నూర్ మండలంలోని డొంగర్గావ్ గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నికైన కొత్తూరి రవి మరియు వార్డు మెంబర్లు దాదా సాహెబ్, గోపాల్ గజ్వారే, పల్మారే సునీల్ ఈరోజు ధర్మ సమాజ్ పార్టీని వీడి సర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు యువకులు దోమకొండ ప్రదీప్, సాగర్ పన్మడే, అహ్మద్, నబి, సాబీర్, రమ్ము పటేల్ లతో పాటు పలువురు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని, గ్రామ అభివృద్ధికి ఎలాంటి సహాయసహకారాలు కావాలన్న అందిస్తానని హామీ ఇచ్చారు.

# 15 కోట్ల వ్యాపార సమావేశం

గుడిహత్నూర్, ఆదిలాబాద్ జనవరి 8 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆదిలాబాద్ బ్రాంచ్, 15 కోట్ల వ్యాపారం పూర్తి చేసుకున్న సందర్భంగా, వజ్ర ఫంక్షన్ హాల్ లో ఘనంగా వేడుకలు చెయ్యడం జరిగింది, ఈ సమావేశానికి హాజరైన ముఖ్య అతిథులు, అసిస్టెంట్ రిజినల్ హెడ్ సురేష్, ఏరియా మేనేజర్ కుమార్ గోవ్, మరియు రిజినల్ ట్రైనర్ హెడ్ మహమ్మద్ సాజిద్, పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ, స్టార్ అడ్వైసర్, మిత్రులకు, సెల్స్ మిత్రులకు, మరియు పాలసీ దారులకు, కృతజ్ఞతలు తెలుపడం జరిగింది, ఇలాంటి సహకారం మరింతగా కొనసాగాలని కోరుకుంటుంది, స్టార్ ఆరోగ్య బీమా ను నలుమూలల వ్యాప్తి చెందాలని, ఏజెంట్ మిత్రులను, మరియు సెల్స్ టీమ్ ను కోరారు ప్రతి ఒక్కరికి స్టార్ ఆరోగ్య బీమా అందించాలన్న లక్ష్యం తో ముందుకు వెళ్తున్నామని వారు అన్నారు



# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

జనవరి 08,(నిర్మల్ నిజం చెపుతాం)ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 6652 మంది ప్రథమ సంవత్సర, 6473 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 13125 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బెల్లం వ్యాపారి పై కేసు నమోదు

ఇచ్చోడ జనవరి 08,ఆ(నిజం చెపుతాం ) ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రం లోని మొహమ్మద్ ఖలీద్ ఆలీ కిరాణా షాపు నందు ఎక్సైజ్ అధికారి అలగే సిబ్బంది తనిఖీలు నిర్వహించారు . గురువారం సుమారు 195 కేజీల బెల్లం మరియు 2 న్రెం పటిక లభించింది , మొహమ్మద్ ఖలీద్ ఆలీ పై కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ పేర్కొన్నారు. అదేవిధంగాఎవరైనా బెల్లం వ్యాపారులు గుడుంబా తయారుదారులకు బెల్లం అమ్మితే కేసులు నమోదు చేసి బైండోవర్ చేయించడం జరుగుతోంది అన్నారు. బైండోవర్ ఉల్లంఘిస్తే 1,00,000 ( లక్ష రూపాయలు) జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఇచ్చోడ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు. ఎవరైనా గంజాయి, గుడుంబా, దేశీదరు అమ్మిన , కలిగి ఉన్న, రవాణా చేసిన కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ ఆయన మాట్లాడుతూ అన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బలరాం జాదవ్

సోనాల జనవరి 08,ఆ(నిజం చెపుతాం) ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలం సంపత్ నాయక్ తాండా (పార్డి) గ్రామానికి చెందిన రాథోడ్ కైలాస్ సోదరుడు రాథోడ్ విలాస్ (కానిస్టేబుల్) రెండు రోజుల క్రితం ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. గురువారం ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బాధలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధర్య పడవద్దు, మీ కుటుంబానికి ఎల్లప్పుడు నేను అండగా ఉంటానని ఆయన అన్నారు.



# అంగన్ వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- అసెంబ్లీలో ప్రస్తావిస్తా**

**- అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అంగన్వాడిలను మోసం చేసింది**

నేరడిగొండ జనవరి 08( నిజం న్యూస్, ప్రతినిధి ):ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు వినతిపత్రం అందజేసిన అంగన్ వాడి టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ అంగన్ వాడి టీచర్స్ అసోసియేషన్ సభ్యులు ఈరోజు నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అంగన్ వాడి టీచర్లు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు 18 వేలు వేతనం అందిస్తామని హామీ ఇచ్చారని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సైతం అందట్లేదని, తమకు కళ్యాణ లక్ష్మి సైతం రాదని అంగన్ వాడి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. హామీలకే పరిమితమైన కాంగ్రెస్ అమలుచేయడంలో లేదని, కచ్చితంగా అంగన్ వాడి టీచర్లకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని, అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానన్నారు. తక్షణమే సంబంధిత అధికారితో మాట్లాడి ప్రభుత్వానికి మరియు తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు.



# అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపెల్లి కృష్ణారావుకి సన్మానం

**- సోనాల మండల సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులు**

ఇచ్చోడ జనవరి 08,(నిజం చెపుతాం) ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రంలో సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ గ్రామాల సమస్యలు తెలియజేశారు. గురువారం దానికి సానుకూలంగా స్పందించిన అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ తెలంగాణ విచార విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ సర్పంచుల సంఘం అధ్యక్షులు చౌహన్ వినోద్ సింగ్ ఉపాధ్యక్షులు గైక్వాడ్ శ్రీరామ్ ప్రధాన కార్యదర్శి పేష్వే పూజా సంగ్రాం మడవి రమాదేవి ఆత్రం లక్ష్మణ్ మాజీ పిఏస్ సిఏస్ డైరెక్టర్ సోనాల లోలపు పోశెట్టి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు



జుంగాల భోజన్న సీనియర్ నాయకులు కసిరే పోతన్న మహార సంఘం జిల్లా అధ్యక్షులు కాంమ్లే భీమ్రావు మునేశ్వర్ సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప - సర్పంచ్‌కి సన్మానం

**- పాఠశాలలో గల సమస్యలను పరిష్కరించండి ఏ ఏ పి సి చైర్మన్ కీర్తి గౌడ్**

నేరడిగొండ జనవరి 08 నిజం న్యూస్, ప్రతినిధి :ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామం లో గల జెడ్ పి హెచ్ ఎస్, ప్రధానోపాధ్యాయులు - ఉపాధ్యాయులు, ఏ ఏ పీ సి చైర్మన్ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు. రవి ని పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గడ్డం. మధుసూదన్ రెడ్డి, మరియు ఏ ఏ పీసీ చైర్మన్ జి.కీర్తి గౌడ్ పాఠశాలలో గల పలు సమస్యలను ఉన్నాయి అని పాఠశాలకి కాంపౌండ్ వాల్ నిర్మించాలని, అదేవిధంగా విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యం లేదని టాయిలెట్స్ కూడా నిర్మించాలని సర్పంచ్ - ఉప సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పాఠశాలలో గల నర్సరీని పరిశీలించారు. ఎలాంటి మందులు వాడకుండా కూరగాయలు ఆకుకూరలు పండిస్తున్నటువంటి విధానాన్ని తెలియజేశారు. సర్పంచ్ - ఉప




సర్పంచ్ తమ దృష్టికి తీసుకువచ్చినందుకు సానుకూలంగా స్పందిస్తూ, తప్పకుండా ప్రహరీ గోడ నిర్మాణానికి బాయ్స్ కు గల టాయిలెట్స్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో జెడ్పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు గడ్డం మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు గంగా సింగ్, శైలేందర్,లింగం సార్,రవీందర్ రెడ్డి,సరిత మేడం,సిఆర్పి పి.సురేందర్, ఎ ఏ పి సి చైర్మన్ జి.కీర్తి గౌడ్ ఉన్నారు.

# కాంపౌండ్ వాలుకి భూమి పూజ చేసిన స్థానిక సర్పంచ్

గుడిహత్నూర్, తలమడుగు జనవరి 8 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఈరోజు తలమడుగు మండలంలోని లచ్చంపూర్ పాఠశాలలో ఉపాధిహామీ నిధులనుండి మంజూరైన పదిలక్షల రూపాయల కాంపౌండ్ వాల్ పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్ సెద్మకి జంగు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆదివాసి గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి. బొల్లారపు బాబన్న. మాజీ ఎంపీపీ కళ్యాణం లక్ష్మ రాజేశ్వర్. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జంగు. ఉపసర్పంచ్ శిల్ప వెంకన్న. వర్డ్ సభ్యులకు నాయకులు సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్. సుంకిడి ఉప



సర్పంచ్ అజయ్ జాదవ్. నాయకులు ఖ నడిపి లింగన్న. వీ పోశెట్టి. రాజేశ్వర్. బాబా గౌడ్. గ్రామ సెక్రెటరీ వంశీ. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్. ఆశన్న.ఆడేల్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# సీఎం పర్యటనకు క్షేత్ర స్థాయిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

జనవరి 8 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షంచిన జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్,జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామం లోని సదర్మట్ బ్యారేజి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి గారు విచ్చేయనున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ కలిసి భద్రత ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్ తో పాటు, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్,



నీటి పారుదల శాఖ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, సీఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సై అశోక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చైనా మంజ దారంతో - చెలగాటం వద్దు

**- విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న - చేయూత ఫౌండేషన్**

నేరడిగొండ జనవరి 08( నిజం చెపుతాం న్యూస్ ప్రతినిధి ):నేడు నేరడిగొండ మండలం కేంద్రం లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన అవగాహన సదస్సు లో పాల్గొని మాట్లాడిన. తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కో ఆర్డినేటర్.డా అమృత్ కుమార్, చేయూత ఫౌండేషన్ చైర్మన్. డా,యన్.టి.రమణ. డా. యన్ టి రమణ మాట్లాడుతూ, గాలిపటాల పండుగల సమయంలో విస్తృతంగా ఉపయోగిస్తున్న చైనా మంజ దారం ప్రజల ప్రాణాలకు తీవ్రమైన ముప్పుగా మారుతోందని,చైనా మంజలో గ్లాస్ పౌడర్, నైలాన్ దారం వంటివి ఉపయోగించడం వల్లద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్రంగా గాయపడుతున్నారు.పక్షులు, జంతువులు మృతి చెందుతున్నాయి.చిన్న పిల్లలు, యువత ప్రాణాపాయ పరిస్థితుల్లోకి వెళ్లుతున్నారు.ప్రత్యేకంగా రోడ్లపై వేగంగా ప్రయాణించే వాహనదారుల మెడ, చేతులు, ముఖానికి తీవ్ర గాయాలు



కలుగుతున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా నమోదవుతున్నాయి.ఈ నేపథ్యంలోచైనా మంజ తయారీ, విక్రయాలు, వినియోగం నిషేధించాలిస్థానిక యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు.డా. అమృత్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను చైనా మంజకు దూరంగా ఉంచాలిపర్యావరణహితమైన కాటన్ మంజ మాత్రమే ఉపయోగించాలిఅని విజ్ఞప్తి చేసారు.ప్రజల ప్రాణరక్షణే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని హ్యూమన్ రైట్స్ సంస్థలు ఉ చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.చైనా మంజను నిరోధించడం ప్రతి పౌరుడి బాధ్యత.ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి కారణం కావొచ్చు.అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల నేరగొండ ప్రధానోపాధ్యాయురాలు, శ్రీ సరస్వతి శిశుమందిర్ ప్రధానోపాధ్యాయురాలు మీనా మరియు ఉపధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించారు



జనవరి 8 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న పలువురిని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పరామర్శించారు. నియోజకవర్గంలోని సారంగాపూర్ మండలం జాం గ్రామానికి చెందిన మలుకుల భోజన్న తో పాటు కౌట్ల (బి) గ్రామ



మాజీ సర్పంచ్ మోహన్ లను నిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. పరామర్శించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి, జాం గ్రామ సర్పంచ్ విలాస్ తో పాటు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన సదస్సు





**ఉ రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి**

మహబూబాబాద్, జనవరి, 08,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఫాతిమా హైస్కూల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్ అధ్యక్షతన ప్రైవేటు పాఠశాలల వాహన డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి రోడ్డు, ఫైర్ భద్రతలపై అవగాహన సమీక్ష సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ గౌరవించాలని, ఓవర్టేక్ చేసే సమయంలో నిబంధనలు అనుసరించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని, టూ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెవీ వాహనాల డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాలల వాహనాలకు క్రమం తప్పకుండా ఫిట్నెస్ పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. వాహనాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు ఎప్పటికీ సిద్ధంగా ఉంచుకోవాలని, అనుకోని అగ్ని ప్రమాదాల సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, లైసెన్సు లేకుండా వాహనం నడపకూడదని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఈ మాసంలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా డ్రైవర్లు, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. లయన్స్ క్లబ్ సహకారంతో ఈ సందర్భంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు, బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఫైర్ సేఫ్టీ, ఆరోగ్యం, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై డ్రైవర్లకు వివరించారు. అనంతరం ఫైర్ సేఫ్టీపై మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి టి. మోహన్ రావు, డిపిఆర్ఓ పి. రాజేంద్రప్రసాద్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వెంకట్ రెడ్డి, సాయి చరణ్, ట్రాఫిక్ ఎస్ఐ అరుణ్ కుమార్, వైద్యాధికారులు డాక్టర్ మౌనిక, డాక్టర్ నర్మద, డ్రైవర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే నాణ్యమైన విద్య

తొర్రూరు జనవరి 08 (నిజం చెప్పుతాం)ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాములు అన్నారు. గురువారం కళాశాలలో2026- 27 విద్య సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ క్యాంపెయిన్ పోస్టర్ లను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ రాములు మాట్లాడుతూ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు మరియు ల్యాబ్ సౌకర్యాలు కలిగి ఉంటుందన్నారు. నాణ్యమైన విద్య అందుతుందన్నారు.విద్యార్థులు అధిక సంఖ్యలో అడ్మిషన్లు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రావుల సునీల్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ వై.రవీందర్ రెడ్డి..ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ లు డాక్టర్ జి.సుజాత,



డాక్టర్ వాల్యా,డాక్టర్ పార్వతి, సుపరిండెంటెంట్ ఏవిఎన్ మురళి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యుడు

**- వెనెజులా పై అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణను ఖండించండి.**

తొర్రూరు జనవరి 08(నిజం చెప్పుతాం) కామ్రే హెచ్ యాకయ్య తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ప్రకటనచేస్తూ ..ప్రజలచేఎన్నుకోబడిన, సార్వభౌమాధికారం కలిగిన, వెనెజులా దేశంపై అమెరికా సామ్రాజ్యవాదులు దాడి జరిపి ఆదేశ అధ్యక్షుడు నికోలస్ మధురో మరియు ఆయన భార్య సెలియా ను నిర్బంధించి తమ యుద్ధనౌక లో అమెరికాకు కు తీసుకెళ్లి నట్టుగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిసిగ్గుగా ప్రకటించాడు. పైగా అమెరికా చట్టాల ప్రకారం అతనిని విచా రెస్తామని, అహంకారంగా ప్రకటించి న ట్రంప్ కరడుగట్టిన నేరస్తులను ఉంచే జైలు గదిలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా బంధించాడు. అలాగే విచారణ కోసం కోర్టుకు తీసుకెళ్లగా, అమెరికన్ ప్రజలు కోర్టు ముందు మధురోను వదిలిపెట్టాలని, భారీగా నిరసన ప్రదర్శన చేపట్టారు. అంతర్జాతీయ న్యాయ చట్టాలను ట్రంప్ అవహేళన చేశాడు. ఈ చర్యను మా పార్టీ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని యాకయ్య అన్నారు. వెనిజులా దేశంలో అపారమైన ఆయిల్ సంపద, అత్యంత విలువైన ఖనిజాలు, బంగారం, వెండి, తదితర సంపద కలదు. దానిపై కన్నేసిన అమెరికా సామ్రాజ్య వాదులు, డ్రగ్స్ రవాణా అనే అబద్ధపు కుంటి సాకుతో గత కొన్నాళ్ల నుండి ఆ దేశాన్ని తమ యుద్ధనౌకలు, ఆయుధ సంపత్తి ద్వారా చక్రబంధనంలో ఇరికించి, వెనిజులా చమురు రవాణా నౌకలను కొన్నింటిని స్వాధీన పరచుకొని, మరికొన్నింటినీ



పేల్చివేశారు. ఈ చర్య చాలాదుర్మార్గమైనది. అమెరికన్ ట్రంపు దుర్మార్గ చర్యల వలన ప్రపంచం అంతటా తీవ్ర నిరసనలు, ప్రదర్శనలు జరుగుతున్నవి. కావున తక్షణమే మధురో దంపతులను గౌరవప్రదంగా వదిలిపెట్టి, ఆ దేశ సర్వం సహాధికారాన్ని, సార్వభౌమత్వాన్ని, గౌరవాన్ని, కాపాడాలని ,ప్రపంచ ప్రజలంతా ఒక్కటై నినదించాలని, ఆందోళనలు జరపాలని పౌర సమాజం, ప్రజాస్వామికవాదులు, మేధావులకు విజ్ఞప్తి చేశారు.

# దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ఉసొంత స్థలంలోకి అక్రమంగా చొరబడి దాడి చేసిన వ్యక్తులను శిక్షంచాలి**



తొర్రూరు జనవరి 08(నిజం చెప్పుతాం)
తమ సొంత భూమిలోకి అక్రమంగా చొరబడి ఉద్దేశపూర్వకంగా ఇంటిని ధ్వంసం చేసి దాడులకు తెగబడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు వడ్లకొండ వెంకట సాయిలు కోరారు. గురువారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.
ఈ సందర్భంగా బాధితుడు వెంకట సాయిలు మాట్లాడుతూ.... మండలం వెలికట్ట గ్రామ శివారులో 9/ఊ/3/2 సర్వే నెంబర్లు 19 గుంటల భూమి తమకు ఉందని, సదరు భూమికి గ్రామపంచాయతీ అనుమతి, నాలాకన్వర్షన్, రిజిస్ట్రేషన్ ఉ ఒదన్నారు. ఇటీవల తమ సొంత భూమిలో ఇంటి నిర్మాణం చేపట్టగా కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేసి ఇంటిని పూర్తిగా ధ్వంసం చేసారని, స్థలంలోని కనీలు తొలగించారని తెలిపారు.
వెలికట్ట గ్రామ శివారులోని 19 గుంటల భూమి చిర్ర విశ్వమైత్రి (28) పేరుపై రిజిస్ట్రేషన్ చేశామని, సదరు భూమి విలువ ఎక్కువగా ఉండటంతో దానిపై కన్నేసిన వెలికట్ట గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఇది తమ భూమి అంటూ అక్రమంగా ప్రవేశించి హక్కుదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.
ఈ నేపథ్యంలో భూమికి ఫెన్సింగ్ వేసి ఒక రూమ్ నిర్మించుకున్నామని,
ఈ క్రమంలో గురువారం ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో పలు గ్రామాలకు చెందిన వ్యక్తులు మూకుమ్మడిగా వచ్చి పనిలో ఉన్న వారిపై దాడి చేయడంతో పాటు, నిర్మించిన ఇంటిని పూర్తిగా ధ్వంసం చేశారన్నారు. ఫెన్సింగ్‌కు ఏర్పాటు చేసిన సుమారు 100 కాంక్రీట్ కనీలను విరగ్గొట్టి నానా హంగామా చేశారన్నారు. ఈ ఘటనలో బాధితులకు సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు.దాడి అనంతరం ప్రాణహాని ఉ ఒడటంతో బాధితులమైన మేము పోలీసులను ఆశ్రయించానన్నారు. ఇటీవల తాను సర్పంచ్ గా పోటీ చేశానని, అది ఓర్చుకోలేని దుండగులు ఏ విధంగా తన మనో స్థయిర్యం దెబ్బతీయాలని ఉద్దేశంతో దాడులకు పాల్పడుతున్నారన్నారు. దాడికి పాల్పడిన వెలికట్టవాసులు వడ్లకొండ చరణ్, వడ్లకొండ కుమారస్వామి, వడ్లకొండ యాకయ్య, మల్లేష్, రామలింగం, పలువురు మహిళలపై చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ ఘటనపై తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

# వాహనం వెళ్తే దుమ్ము వాహనదారుడూాకి దమ్ము



జడ్చర్ల జనవరి 8 (నిజం చెపుతాం)మరి కొద్ది రోజుల్లో జడ్చర్ల సిగ్నల్ గడ్డ ప్రాంతంలో ఉన్న బాదేపల్లి హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు. ఈ కార్యక్రమానికి మన సీఎం కూడా వస్తున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ఇక్కడ రోడ్డు పనులు జాప్యం వలన ఆ చుట్టూ ఉన్న ప్రజలు బిక్కు బిక్కు మంటూ ఆ దుమ్ము ధూళిని పిలుస్తూ బతుకుతున్నారు. ఆ చుట్టూ ప్రభుత్వ ఆఫీసులు, మరియు మన జడ్చర్ల పట్టణం వంద పడకల ఆసుపత్రికి వెళ్ళాలి అంటే కూడా అదే దారి... కానీ ఆ దారిని ఎవరు పట్టించుకోరు. నాయకుల మధ్య లోపమా.. అధికారుల మధ్య లోపమా లేక పాలకులను ఎన్నుకున్న ప్రజల లోపమా తెలియదు కానీ పట్టణంలో ఈ ప్రాంతంలో ప్రజలు చాలా చాలా ఇబ్బంది పడుతున్నారు. నాయకులు అధికారులు వెంటనే స్పందించి మన సీఎం గారు వొచ్చేవరకు అయిన ఈ రోడ్డును పూర్తి చేయాలని జనసేన నాయకుడు అమరవాది ప్రభు తెలియజేశారు

# బీసీ జాగృతి సేన నాయకుల సమావేశం




జడ్చర్ల జనవరి 8 (నిజం చెపుతాం)జడ్చర్ల కేంద్రం లోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన నాయకుల సమావేశం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత వార్షిక సంవత్సరం లో రష్ట్రప్రభుత్వంబీసీలకు11,405కోట్లుకేటాయిందని గత ప్రభుత్వాలకంటే అధిక బడ్జెట్ కేటాయించా మని గొప్పలు చెప్పిన బీసీ సంక్షమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ బీసీల సంక్షమానికి 2426 కోట్ల రూపాయలను ఖర్చు చేశామనిచెప్పడంబీసీలఅభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. వార్షిక బడ్జెట్ కాల పరిమితి ముగుస్తున్న సమయానికి కేటాయించిన బడ్జెట్ లో 25శాతంకూడా ఖర్చు చేయలేదని, ప్రతి వార్షిక బడ్జెట్ లో అంకె లగారడి ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యమని, బీసీ విద్యార్థుల ఉపకార వేతనాలు,బకాయి ఫీజు రియంబర్మెంట్నిధులవిడుదలకు,బీసీ సంక్షమ హాస్టళ్ల కు,బీసీ గురుకులాలకు స్వంత భవనాల నిర్మాణానికి మిగిలిన బడ్జెట్ నుకేటాయించాలనిరాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, రైతు సంఘము జిల్లా అధ్యక్షులు గోపాల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, నియోజకవర్గం కార్యదర్శి రామస్వామి, మండల కార్యదర్శులు, సురభి రఘు, చెన్నయ్య, శివ శంకర్, కావలి రమేష్ రామ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# 123 సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- వయో వృద్ధులు తమ ఫిర్యాదులను ముందుగా ఆర్డిఓ వద్ద నమోదు చేయాలి**
**- సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

రామగుండం జనవరి 8,(నిజం న్యూస్)జిల్లాలో 123 సీనియర్ సిటిజన్ కేసులకు పరిష్కారం చూపడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వయో వృద్దుల నుండి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులైన తల్లితండ్రులను వారి పిల్లలు పట్టించుకోని, సందర్భంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కోన్నారు. జిల్లాలో 152 మంది వయో వృద్దులు తమ పోషణ గురించి పిల్లలు ఏ మాత్రం బాధ్యత వహించటం లేదని ఫిర్యాదు చేయగా, వాటిని పరిశీలించి ఇప్పటి వరకు,123 ఫిర్యాదులు పరిష్కరించామని, మరో 29 ఫిర్యాదులు పరిష్కార దశలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ట్రిబ్యునల్ లో క్షణ్ణంగా విచారించిన తర్వాత సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు పోషణ నిమిత్తం కొంత సొమ్ము ప్రతి నెల చెల్లించాల్సిందిగా పిల్లలకు ఆదేశాలు జారీ చేశామని,వయో వృద్దుల కేసులలో వృద్దులైన తల్లితండ్రులను పోషించే బాధ్యత వారి పిల్లలకే ఉంటుందని పరిష్కారం చూపామని,ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు పాటించని పిల్లలకు వారసత్వంగా వచ్చే ఆస్తిని తల్లిదండ్రులకు మార్పు చేసి,చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. వయో వృద్దులు పిల్లలు సరిగ్గా చూడటం లేదనే ఫిర్యాదులను ముందస్తుగా సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి వద్ద నమోదు చేయాలని, ఆర్డిఓ వద్ద సమస్య పరిష్కారం కాని పక్షంలో జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు నమోదు చేయాలని,నేరుగా జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు నమోదు చేయవద్దని,ఈ అంశాన్ని వయో వృద్దులు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాల కల్పనకు, కృషి చేయండం అభినందనియం.



గార్ల, జనవరి 8, నిజం న్యూస్: - గార్ల మండలం పిన్ రెడ్డిగూడెం నందు,ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రశీ అభివృద్ధికి తోడ్పాటు నూ అందిస్తూ మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనియం అని ప్రయివేట్ హాస్పిటల్ వైద్యులు బీరవెల్లి మహేందర్ రెడ్డి, పలువురు వక్తలు అన్నారు.అమెరికాలో ఉపాధి నిమిత్తం నివాసం ఉంటున్న మండలం లోని పినిరెడ్డిగూడెం కు చెందిన బీరవెల్లి మనోజ్ రెడ్డి చొరవతో హైదరాబాద్ కు చెందిన ఎన్.ఒ.ఎస్.సి.హెచ్. ల్యాబ్ సహకారం తో 2.10 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన ఫర్నిచర్ ను గురువారం పాఠశాల హెచ్ యం కు, ఉ పాధ్యాయులకు గ్రామస్తులతో కలిసి అందజేశారు. గ్రామం లో ఉద్యోగాలు, వ్యాపారాలు, వివిధ వృత్తుల్లో స్థిర పడిన వారు పేద విద్యార్థులు చదువుతున్న పాఠశాల కు డొనేషన్ చేయడానికి ముందు కు రావాలని కోరారు. మా కుమారుడు విదేశాలకు చదువు నిమిత్తం వెళ్లడం జరిగిందని, ఉద్యోగం వచ్చిన వెంటనే తాము సైతం డొనేషన్ చేస్తామని మహేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువతీ యువకులు అన్ని తరగతులు చెందిన వారు పాల్గొన్నారు.

# తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న, మహిళలను కాపాడిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు





రామగుండం జనవరి 8, (నిజం న్యూస్)ఎన్నో క్లిష్టమైన శస్ర చికిత్సలు చేస్తున్న ప్రభుత్వ వైద్యులకి వందనాలు..పెద్దపల్లి పట్టణానికి చెందిన 46 సంవత్సరాల ఒక మహిళలకు,గత కొంతకాలంగా కడుపులో కుడి వైపు తీవ్రమైన నొప్పితో గ్లాడ్ బ్లాడర్ లో 14 యం.యం స్టోన్ తో బాధపడుతూ,పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వడం జరిగింది.ఈమెకు గురువారం రోజున వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేసి,అధునాతన పద్ధతిలో డా.అమర సింహా రెడ్డి, లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ సాయి ప్రసాద్,డాక్టర్ విష్ణు చంద్రిక,డాక్టర్ కృష్ణవేణి మరియు డాక్టర్ రామంలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.అదేవిధంగా.. ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో, ఇలాంటి ఎన్నో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి.కావున ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోగలరని,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ముఖ్యమంత్రి కప్ టార్చ్ ర్యాలీ ఘనంగా ప్రారంభం







మహబూబాబాద్,08,జనవరి, జిల్లా ప్రతినిధి(నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ముఖ్యమంత్రి కప క్రీడా పోటీల ప్రచారంలో భాగంగా నిర్వహించిన టార్చ్ ర్యాలీ సోమవారం జిల్లా కలెక్టరేట్ నుండి ఘనంగా ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై టార్చ్ వెలిగించి ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలలో పాల్గొనడం వల్ల ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని, క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. ఓ. జ్యోతి, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు, క్రీడాకారులు, విద్యార్థినీఉ విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

# హత్య కేసులో నేరస్తునికి జీవిత ఖైదు




మహబూబాబాద్, 08,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 సంవత్సరంలో నమోదైన హత్య కేసులో నేరస్తునికి న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష విధించింది వివరాల్లోకి వెళితే, తేదీ 15-02-2021 నాడు జంజిరాల వెంకటమ్మ ఫిర్యాదు మేరకు ఆమె కుమార్తె కొండబత్తుల సరిత (వయస్సు 20 సంవత్సరాలు) ను ఆమె భర్త కొండబత్తుల నరేష్ మద్యం మత్తులో అనుమానంతో నిత్యం వేధిస్తూ, శారీరకంగా హింసించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా బాధితురాలిపై దాడులు చేసిన కారణంగా ఆమెను పిల్లలతో కలిసి మాతృగృహానికి పంపించాల్సిన పరిస్థితి ఏర్పడింది అనంతరం తేదీ 14-02-2021 నాడు నేరస్తుడు జయ్యారం గ్రామానికి వచ్చి, 15-02-2021 ఉదయం సరితను ఆసుపత్రికి తీసుకెళ్తానని నమ్మబలికి, తన ద్విచక్ర వాహనంపై సరితను మరియు ఆమె చిన్న కుమార్తెను తీసుకొని బయలుదేరాడు. అయితే ఆసుపత్రికి తీసుకెళ్లకుండా బయ్యారం మండలం నామాలపాడు గ్రామ శివారులోకి తీసుకెళ్లి, అక్కడ సరితను కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది ఈ ఘటనపై బయ్యారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రాథమిక దర్యాప్తు చేపట్టి, అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో లోతైన దర్యాప్తు నిర్వహించారు. ఘటనకు సంబంధించిన అన్ని సాక్ష్యధారాలను సేకరించి, నేరస్తుడిపై కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయడం జరిగింది.ఈ కేసును విచారించిన న్యాయస్థానం సమర్పించిన సాక్ష్యలను పరిశీలించి, నేరం రుజువైన నేపథ్యంలో నేరస్తునికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి, నేరస్తునికి శిక్ష పడేలా చేసిన బయ్యారం పోలీస్ అధికారులను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డా. శబరీష్ అభినందించారు న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి సాగు చేస్తే జైలు శిక్ష

**- జిల్లా ఎస్పీ డా. శబరీష్**



మహబూబాబాద్, 08,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట పోలీస్ స్టేషన్ పరిధి నర్సింహులపేట మండలంలోని వ్యవసాయ ప్రాంతంలో అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని, చట్టప్రకారం కేసు నమోదు చేసి జైలుకు తరలించడం జరిగింది. గంజాయి అక్రమ సాగు అడ్డుకట్ట వేసేందుకు సీసీఎస్ (సి సి ఎస్) మరియు స్పెషల్ పార్టీ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, మహబూబాబాద్ జిల్లా పరిధిలో గంజాయి అక్రమ సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించేందుకు విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టడం జరుగుతుంది. ఈ తనిఖీల్లో భాగంగా డ్రోన్‌ల సహాయంతో వ్యవసాయ భూములు, అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, ఒంటరి పొలాలు, దూర గ్రామ ప్రాంతాలపై రైతులకు ఇబ్బంది లేకుండా గగనతల పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుంది.గంజాయి లాంటి మాదకద్రవ్యలపై ఉక్కుపదం మోపుతూ జిల్లా మొత్తం జల్లెడ పట్టే విధంగా తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి సాగుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించడం, పాత గంజాయి నేరస్తులు, గంజాయి విక్రయించే వ్యక్తులు, అక్రమ రవాణా మార్గాలు, గంజాయి నిల్వ చేసే ప్రాంతాలు, విక్రయ కేంద్రాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ సాగు, రవాణా, నిల్వ, విక్రయం, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తూ, ఎవరైనా ఈ అక్రమాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు సీసీఎస్ బృందాలు, స్పెషల్ పార్టీ పోలీసులు, స్థానిక పోలీస్ సిబ్బంది సమన్వయంతో రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తూ గంజాయి అక్రమాలను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలపై పోలీస్ శాఖ రాజీ పడదని స్పష్టం చేశారు.గంజాయి సాగు, అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే, భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇస్తూ, ప్రజల సహకారంతోనే గంజాయి రహిత మహబూబాబాద్ జిల్లా సాధ్యమవుతుందని తెలిపారు.

# ట్రాఫిక్ నియమాలపై, విద్యార్థుల్లో చైతన్యం, అవగాహన సదస్సు, ర్యాలీ..




రామగుండం జనవరి 8,( నిజం న్యూస్)రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ –అలైవ కార్యక్రమంలో.. భాగంగా భవిష్యత్తు లో రోడ్డు ప్రమాద రహిత సమాజం, ప్రమాదాలలో మరణాలు నియంత్రణ లక్ష్యంతో మండల న్యాయ సేవాధికార సంస్థ,గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో..విద్యార్థులకు రహదారి భద్రత,న్యాయ పరమైన అంశాలు,ట్రాఫిక్ నియమాలపై అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆవరణలో అవగాహన సదస్సు,ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం కి అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ టి. శ్రీనివాసరావు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో జడ్జి మాట్లాడుతూ....ట్రాఫిక్ నియమాల పాటించడం వల్ల ప్రమాదాలను ఎలా నివారించవచ్చో, హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగం ప్రాధాన్యత,డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు,మైనర్లు వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలపై విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.అలాగే రోడ్డు ప్రమాదాల సందర్భంలో చట్టపరమైన హక్కులు,బాధ్యతలపై న్యాయసేవాధికారులు అవగాహన కల్పించారు.జడ్జి, పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి,అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ నుండి గాంధీ చౌక్ వరకు విద్యార్థులతో కలిసి రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ద్వారా..ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం,రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది తెలిపారు.

ఏసీపీ మాట్లాడుతూ... ఎక్కువ మంది యువకులు యుద్దాల సమయంలో కన్నా నిత్యం మైనర్,ర్యాష్, ట్రిబుల్ రైడ్,రాంగ్ రూట్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఎక్కువ మంది మరణించడం జరుగుతుంది అన్నారు.విద్యార్థి దశ నుండి రోడ్డు భద్రత,ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ,మీమీ కుటుంబ సభ్యులు, మిత్రులు,బంధువులు అందరూ పాటించేలా వారికీ అవగాహన కలిపిస్తూ,చైతన్య పరుస్తూ,విద్యార్థులు రోడ్డు భద్రతకు రాయబారులుగా మారి సమాజంలో మార్పుకు దోహదపడాలని ఏసీపీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డా. టి.శ్రీనివాస్ రావు
అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి, గోదావరిఖని,ఐ.సురత్ రాజ్ సింగ్,
సెషన్స్ న్యాయమూర్తి, ఎన్.వెంకట సచిన్ రెడ్డి, ప్రధాన న్యాయమూర్తి (ప్రిన్సిపల్ జడ్జి),ధ్రువ వెంకటేష్
ద్వితీయ అదనపు న్యాయమూర్తి (××అదనపు జడ్జి),ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు,గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,ట్రాఫిక్ ఎస్ ఐ హరిశేఖర్, రామరాజు,లాయర్లు,కోర్ట్ సిబ్బంది,ప్రభుత్వ,శ్రీ చైతన్య మహర్షి డిగ్రీ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి




వరంగల్ జనవరి 8 (నిజం న్యూస్ ) వరంగల్ పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ పరిసరాల ప్రాంతాలను అధికులతో కలిసి పరకాల శాసన రేవురు ప్రకాష్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లోని చిరు వ్యాపారులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిరు వ్యాపారం చేసుకునే వారికి వారి యొక్క కోల్పోకుండా వ్యాపారులకు స్థలం ఏర్పాటుకు త్వరితగతిన కేటాయించాలని అధికారులను ఆదేశించారు అలాగే బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని మెడల్ బస్టాండ్ ఏర్పాటుకు చిరు వ్యాపారస్తులు సహకరించాలని అన్నారు పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజల సహకారంతోనే పరకాల పట్టణ అభివృద్ధి సాధ్యం గత పాలకుల వైఖరి వల్ల నిరాదారులకు గురైంది అని అన్నారు

# మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల జనవరి 8, (నిజం చెపుతాం)వీడియోల కోసం మాత్రమే జూరాల వెళ్లిన మాజీ ఎమ్మెల్యేల టీం కాలేశ్వరంలో 1 టిఎంసి ఎందుకు పెంచారో మాజీలు సమాధానం చెప్పాలి ఉదండాపూర్ రిజర్వాయర్ విషయంలో కేసీఆర్‌ను కలవడానికి వెళ్తే ఎందుకు అరెస్టులు? ఉదండాపూర్ ఎన్ని టీఎంసీలతో నిర్మాణం అవుతుందో మాజీ ఎమ్మెల్యేకు తెలుసా?క్యూసెక్, టిఎంసి అర్థం తెలియని మాజీలు పాలమూరుకు నీళ్లు తేవడంలోవిఫలంశాసనమండలిలో కవిత కన్నీళ్లు నిజమా? రాజకీయ డ్రామానా? లై డిటెక్టర్‌తో తేల్చాలి కవిత మాట్లాడిన అంశాలపై బీఆర్ఎస్ నాయకులు స్పష్టత ఇవ్వాలి టికెట్ కోసం మహబూబ్‌నగర్ జాలి హిల్స్‌లో కవితకు భూమి ఇప్పించారన్న ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే దేవాలయంలో ప్రమాణం చేయాలి మాజీ ఎమ్మెల్యే భూమి ఇప్పించకపోతే మహబూబ్‌నగర్‌లో భూమి ఎక్కడిదో కవిత చెప్పాలి

# ముడా కార్యాలయంలో సమీక్ష సమావేశం



జడ్చర్ల జనవరి 8, (నిజం చెపుతాం)ముడా కార్యాలయంలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిమహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ముడా (ముడా) కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు మహబూబ్నగర్ శాసనసభ్యులుయెన్నం శ్రీనివాసరెడ్డి దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు

# మెట్రో దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మరెడ్డి



జడ్చర్ల జనవరి 8, (నిజం చెపుతాం) హైదరాబాద్ లోని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మరెడ్డి నివాసంలోని జడ్చర్ల మెట్రో దినపత్రిక రిపోర్టర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మెట్రో దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి లక్ష్మరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉంటూ నీతి నిజాయితీగా నిర్భంయంగా కలిగి ఉండి ప్రజలతో కలిగి మంచి చేసే కార్యక్రమంలో పాల్గొని నిర్భయంగా వార్తలు రాస్తూ ముందుకు సాగాలని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతి రిపోర్టర్ కృష్ణ, స్ఫూర్తి న్యూస్ రిపోర్టర్ ఫారుక్, బిఆర్ఎస్ నాయకులు కిరణ్, రాములు ,సందిప్ తదితరులు పాల్గొన్నారు

# హంగర్ వీక్స్ ఆఫ్ సర్వీస్ కార్యక్రమం..




**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..**

**- రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన..**

రామగుండం జనవరి 8, (నిజం న్యూస్)హంగర్ వీక్స్ ఆఫ్ సర్వీస్ కార్యక్రమంలో భాగంగా,ఐదవ రోజున రామగుండం మగువ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ, రైతులను సన్మానించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో.. వ్యవసాయ రంగానికి తమ అంకితభావం మరియు సేవలకు గుర్తింపుగా,15 మంది రైతులను సత్కరించారు.అవగాహన సదస్సులో సేంద్రీయ వ్యవసాయం యొక్క ప్రాధాన్యత,మట్టి,ఆరోగ్యం మెరుగుపరచడంలో దాని పాత్ర,స్థిరమైన వ్యవసాయం సాధనలో ఉపయోగకరత,మరియు సమాజానికి ఆరోగ్యకరమైన ఆహారం అందించడంలో దాని ముఖ్యతపై వివరించారు.

# అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం అభినందనీయం



**- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న**

మహబూబాబాద్, 08,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)తెలంగాణ న్యాయవాది పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి రమేష్ బాబు అడ్వకేట్ ను హైదరాబాద్ లోని వారి ఛాంబర్ వద్ద హరిత మిత్ర అవార్డు గ్రహీత, ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న కలిసి, అమ్మ పేరుతో మొక్కలు నాటే ఉద్యమంలో భాగంగా చామంతి మొక్కను అందజేశారు ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ ౹ప్రజా హృదయం హరిత మిత్ర అవార్డు గ్రహీత, ప్రకృతి ప్రేమికుడు సేవా సంస్థను స్థాపించి రాబోయే భావితరాల భవిష్యత్తు కోసం తన జీవితాన్ని అంకితం చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నానని తెలిపారు మన ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునకు స్పందించి "అమ్మ పేరుతో మొక్కలు నాటాలి" అనే సంకల్పంతో ఇప్పటి వరకు 18 వేల మొక్కలను నాటినట్లు పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొండాపాకల కృష్ణ, జన్ను ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం 47 వేల కోట్ల బకాయిలను వెంటనే సింగరేణి కి చెల్లించాలి..



**- కొత్త గనులు వస్తేనే సింగరేణి కి మనుగడ**

**- సింగరేణి కి శాశ్వత సి అండ్ ఎండి, డైరెక్టర్ ఫైనాన్స్ లేక కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదు**

రామగుండం జనవరి 8, (నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే మారుపేర్లు, విజిలెన్స్ కేసులు,సొంత ఇంటి పథకం అమలు,పెర్క్ పై ఇన్ కం టాక్స్ చెల్లింపు సమస్యల పరిష్కారం కావడం లేదు.గుర్తింపు కాలపరిమితి సెప్టెంబర్ 2026 వరకు ఉంది.కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తున్నారు.గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు.సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 47 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు డిమాండ్ చేశారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని, మాట్లాడుతూ సింగరేణి కి చెందిన బొగ్గు మరియు విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం కు చెందిన విద్యుత్ సంస్థలు వాడుకొని 47 వేల కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారని, వాటిని ఇంత వరకు సింగరేణి కి చెల్లించకపోవడంతో సంస్థ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా తయారైందిని వారు తెలిపారు.దీనివల్ల సంస్థ లో అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలు ఆగిపోయాయని, ముఖ్యంగా కార్మికుల కు ప్రతి నెలా వేతనాలు చెల్లింపులకు సంస్థ బ్యాంకు నుండి, అప్పులు చేసి ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య,ఉప ప్రధాన కార్యదర్శులుకే.సారయ్య, కందికట్ల వీరభద్రయ్య,మడ్డి ఎల్లా గౌడ్,ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు సంకె అశోక్,సిర్ర మల్లికార్జున్, ఎం.ఎ.గౌస్,ఆజీం పాషా,పర్లపెల్లి రామస్వామి,ఏ.వి.ఎస్ ప్రకాశ్,పెద్దెల్లి శంకర్, నంది నరేష్,మడ్డి కిరణ్,జనగామ జగదీశ్వర్,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు.



వేలేరు జనవరి 8(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా 28వ తారీకు మోడ్రన్ కబడ్డీ సీనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో హనుమకొండ జిల్లా నుండి నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక అవ్వడం జరిగింది.వారి జాతీయస్థాయి ఎంపిక సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ మరియు సెక్రెటరీ కర్ణాకర్ క్రీడాకారులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జాగృతి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ హెల్తి మహేందర్ మాట్లాడుతూ క్రీడాకారులకు అభినందనలు మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది జాతీయస్థాయిలో ఎంపిక అయినటువంటి షణ్ముఖ ప్రియా సాయి శ్రీ మరియు శ్రీజ కరిష్మా ఎంపికవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మరియు కళాశాల కరస్పాండెంట్ మహేందర్ డైరెక్టర్స్ రవీందర్ ప్రిన్సిపాల్ ఉమాపతి మరియు అధ్యాపకులు వీరాచారి, చిట్యాల నరేష్, చిరంజీవి, ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి,కన్నారం కబడ్డీ కోచ్ పిఇటీ సంజీవ్ మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్ఐ.సురేష్



వేలేరు జనవరి 8(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలో గురువారం రోజున రోడ్డు భద్రతలో భాగంగా జనవరి నెలలో వేలేరు మండలంలొ ఎస్టీ ఫ్రాన్సిస్ స్కూల్ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు అందరూ వేలేరు మండలములో వేలేరు ఎస్ఐ. సురేష్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, టూ విల్లర్ వాహనదారులకు తప్పకుండా హెల్మెట్ ధరించాలని స్కూల్ విద్యార్థులతో అంబేద్కర్ చౌరస్తా వద్దు అవగాహన కార్యక్రమం చెప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కాన్స్టేబుల్ సుందర్ రాజ్,పోలీస్ చంద్రమౌళి,ప్రాన్సిస్ స్కూల్ ఉ పాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, బృందం,పాల్గొన్నారు.

## ఇంచార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రదీప్ యాదవ్



రాజాపేట,జనవరి 8(నిజంచెపుతాం) రాజాపేట ఇంచార్జ్ తహసీల్దార్ గా ప్రదీప్ యాదవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ అనిత కలెక్టర్ ఆఫీస్ కు బదిలీ కావడంతో ఆలేరులో డిప్యూటీ తాసీల్దార్ ప్రదీప్ యాదవ్ ను ఇంచార్జ్ తహసీల్దార్ గా నియమించారు.

## డిండి మండలం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా చింతలపూడి భాస్కర్ రెడ్డి

డిండి జనవరి 08, నిజంచెపుతాం:డిండి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా శాంతి గూడెం సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడము జరిగింది నేడు స్థానిక మండల కేంద్రములో సర్పంచులందరు ఏకగ్రీవముగా ఎన్నుకోవడము జరిగింది భాస్కర్ రెడ్డిని మాట్లాడుతూ సర్పంచులకు నిత్యం అందుబాటులో ఉంటానని, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమములో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, నాగేశ్వర్ రావు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

సంస్థాన్ నారాయణపురం,జనవరి08,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేల్ గ్రామానికి చెందిన గుత్త రామలింగా రెడ్డి తండ్రి,కృష్ణా రెడ్డి కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుక్క స్వామి,గ్రామ సర్పంచ్ చిలక రాజు చందన రాజు,12వ వార్డు సభ్యురాలు గడ్డమీది రమాదేవి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పగిళ్ల యాదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,సుక్క నర్సింహ్మా,చెర్కు నరేష్,చెర్ల



మహేష్,నరేష్,ఎజాన్,సాయి,సైదులు,నతీష్,గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు,పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం రక్షణ సమితి క్యాలండర్ 2026 ఆవిష్కరణ



**- క్యాలండర్ ఆవిష్కరించిన ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్**

డిండి జనవరి 8, నిజంచెపుతాం:భారతదేశంలో సమాచార హక్కు చట్టాన్ని రూపొందించడం ఒక మైలురాయి అని ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్ అన్నారు. సమాచార హక్కు భవన్ లో నేడు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి నూతన సంవత్సర -2026 క్యాలెండర్ ను ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005పారదర్శకత జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం అవినీతిని అరికట్టడం, పౌరులకు సాధికారత కల్పించడం లో దోహదపడుతుందని ఆయన అన్నారు.ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడం కోసం బలమైన చట్టపరమైన చర్యలు పౌరులు తమ హక్కులను వినియోగించుకోవడానికి అనువైన చట్టమే సమాచార హక్కు చట్టం-2005 అని ఆర్టీఐ కమిషనర్ అన్నారు..ప్రభుత్వ అధికారులను జవాబుదారీగా ఉంచడానికి ఇది శక్తివంతమైన సాధనం లా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర కిషన్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్ రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి రాష్ట్ర ప్రచార కార్యదర్శి డా,,ఎండీ జిలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాపర్తి సురేష్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం,జనవరి08, (నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గం లో ఆయన చేస్తున్న వివిధ అభివృద్ధి పనులకు గాను మునుగోడు నియోజకవర్గం ప్రజల నుండి కృతజ్ఞతలను తెలియజేశారు.



## ఉపాధి హామీ పథకాన్ని యథవిధిగా కొనసాగించాలి:సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

ఆలేరు జనవరి 8 (నిజం చెపుతాం)మత ప్రాతిపదికన పాలన కొనసాగిస్తున్న కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం,గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూడా మత భావాలను చొప్పించే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును తొలగించి 'వికసిత్ భారత్ ఉ జీ రాం జీ' గా మార్చడం అత్యంత దుర్మార్గమని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య తీవ్రంగా విమర్శించారు.గాంధీని నాడు నాథూరాం గాడ్సే హత్య చేస్తే,నేడు ఉపాధి హామీ పథకం పేరును మార్చి గాంధీని మోడీ ప్రభుత్వం రెండోసారి చంపినట్టేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 125 రోజులు పని కల్పిస్తామని గొప్పగా ప్రచారం చేస్తున్న మోడీ ప్రభుత్వం,వ్యవసాయ సీజన్‌లో 60 రోజులపాటు పనులు నిలిపివేస్తే మిగిలేది కేవలం 65 రోజులు మాత్రమేనని తెలిపారు.ఇది గ్రామీణ పేదలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో ప్రధాని మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటివరకు ఉపాధి హామీ పథకం నిధుల్లో కేంద్ర ప్రభుత్వం 90 శాతం భరించేదని, నేడు దాన్ని 60 శాతానికి తగ్గించి మిగిలిన 40 శాతం నిధులను రాష్ట్రాలు భరించాలని చెప్పడం ద్వారా రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం మోపుతూ,రాబోయే కాలంలో ఈ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే కుట్రలో భాగమేనని వారు ఆరోపించారు.గ్రామీణ ప్రాంత పేదలు మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త ఉపాధి హామీ పథకాన్ని,కూలీలకు వ్యతిరేకమైన చర్యలను తీవ్రంగా ఖండించాలని,అన్ని గ్రామాల నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గాలు పార్టీలకు అతీతంగా తీర్మానాలు చేసి,కూలీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ కొత్త పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపిడిఓలకు,సంబంధిత ప్రభుత్వ అధికారులకు పంపించాలని కోరారు.అలాగే సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించాలి,ఎలాంటి కొలతలు లేకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజువారీ కూలీని రూ.600గా నిర్ణయించి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని జనార్ధన్,అడివయ్య డిమాండ్ చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా యాదగిరిగుట్ట మండలం బాహుపేట, సాదువెల్లి, చిన్న గౌరాయపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజలను ప్రత్యక్షంగా కలిసి అవగాహన కల్పించడంతో పాటు కరపత్రాలను విస్తృతంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పంజాల మురళి,కొంగరి సాయిరాం,ఇంజి శ్రీనివాస్,ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులు లేవు : పడాల శ్రీనివాస్

ఆలేరు జనవరి 8 (నిజం చెపుతాం)ఆలేరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆలేరు బీజేపీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు.ఆలేరు పట్టణంలోని 12 వార్డులలో బీజేపీ పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టి,వారిని గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసి,ప్రజల్లో బీజేపీ విధానాలను విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఏబీవీపీ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన ఆలేరు వాస్తవ్యుడు బల్ల హరీష్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు సుక్కరాజు,పట్టణ జనరల్ సెక్రటరీ సుంకరి సృజన్ కుమార్,జిల్లా సెక్రటరీ కామిటికారి కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమాన్ నరేందర్, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ్, సీనియర్ నాయకులు గంప మనోహర్, ఎలగందుల సురేష్, బడుగు జాంగిర్, సముద్రాల కల్పన, బందెల సుభాష్, బొట్ల సంపత్, కంతుల శంకర్, పట్టణ ఓబీసీ అధ్యక్షుడు ఎగ్గిడి సంపత్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూల హనుమంతు, మైదం భాస్కర్, పేరపు ఆనంద్, బీదని కొ




## తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిశీలించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి





సంస్థాన్ నారాయణపురం,జనవరి08,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను డార్మెటరీస్,విద్యపై సమీక్ష చేస్తూ ప్రతి గదిని పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేస్తామని స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి,విద్యార్థులకు హామీని ఇచ్చారు.స్నానాల గదులు సరిపడినందున లేనందున తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అదేవిధంగా తరగతి గది డార్మెంటరీ రూమ్ ఒకటే కావడం వల్ల తీవ్ర అవసరం అసౌకర్యం ఏర్పడుతున్నదని దీనివల్ల విద్యార్థుల విద్యకు ఆటంకాలు ఏర్పడి ఇబ్బందులు పడుతున్నారని,ఇట్టి సమస్యలను స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు,విద్యార్థులకు హామీ ఇచ్చారు.మెనూ ప్రకారమే వంటలు వండించి విద్యార్థులకు పౌష్టికంగా ఆహారము అందించాలని సూచించనైనది.వండిన అన్నము,కూరగాయలు సాంబార్ ను పరిశీలించనైనది.మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు మంచి చదువును అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా చెప్పారు.ఇట్టి పాఠశాల నిర్మాణానికి మండల కేంద్రంలో స్థలాన్ని కేటాయించి నిర్మాణం అయ్యేవిధంగా కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి,వార్డు మెంబర్లు సూరపెల్లి వెంకటేష్,కట్ల వనజ భాస్కరాచారి, పత్రికా విలేఖరి సింగం కృష్ణ,బలుగూరి శివకుమార్,సూరపల్లి వెంకటేశం,పందుల యాదగిరి గౌడ్,సింగం భాస్కర్,సింగపంగా ప్రశాంతి రమేష్,సభావట రఘు,కాంగ్రెస్ నాయకులు భూపతి బలరాములు,గునిగంటి రాజు గౌడ్,హర్రిషి,సాదక్ ఖురేషి,తదితరులు,పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన రామన్నపేట డిగ్రీ కళాశాల విద్యార్థి

రామన్నపేట జనవరి 7 (నిజం చెపుతాం)జాతీయ స్థాయి హాకీ పోటీలకు రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి నోముల సాయికుమార్ ఎంపికయ్యారు. బుదవారం మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం నందు జరిగిన ఎంపిక ప్రక్రియ పోటీలో పాల్గొనగా ఈ నెల 12న తమిళనాడులోని సత్యభామ విశ్వ విద్యాలయం నందు జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఆడనున్నట్లు తెలిపారు. సాయి కుమార్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందున తోటి విద్యార్థులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ సాయి కుమార్ కు శుభాకంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీలో మంచి ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచి తల్లిదండ్రులకి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.



## సర్పంచ్, ఉప సర్పంచులను సన్మానించిన రిపోర్టర్ సుక్క స్వామి

వలిగొండ జనవరి 8 (నిజం చెపుతాం)మండలంలోని అర్రూరు గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం మొదటి సమావేశంలో 12 మంది వార్డ్ సభ్యులు, ప్రజల సమక్షంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ సుక్క ముత్యాలు, ఉప సర్పంచ్ గొడ్డెటి సత్యం యాదవ్ లకు తెలంగాణ రాష్ట్ర మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రోడ్ల భవనాల శాఖ మంత్రి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం చేసిన ఫోటో ఫ్రేములను రిపోర్టర్ సుక్క స్వామి సన్మానం చేసి బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, లింగయ్య, మధు, కరుణాకర్, రమేష్, మైపాల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, అంజయ్య బాలరాజు, కర్ణ స్రుజన మురళి డా.స్రుజును, అర్జున్, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం సభను జయప్రదం చేయాలి : సిపిఐ

ఆలేరు జనవరి 8 (నిజం చెపుతాం)భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పార్టీ శ్రేణులకు ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు వాడవాడనా జెండాలు ఎగురవేస్తూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత గడ్డపై వీరంగా పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల చరిత్రలో భూమికోసం,భుక్తికోసం,తెలంగాణ విముక్తికోసం జరిగిన పోరాటాల్లో రజాకారులను,నవాబులను, దేశముఖులను తరిమికొట్టి సుమారు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీకే దక్కిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,పార్టీ నాయకులు తెడ్డూ ఆంజనేయులు స్వామి,పల్లె శ్రీనివాస్,కందుల మధు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమాలు పాటించడంలో వనపర్తి జిల్లాను
# రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుదాం





**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**
**- రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- బైక్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించాలి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 08 (నిజం చెపుతాం)రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐ.డి. ఒ .సి ప్రాంగణం నుండి నల్ల చెరువు వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ డి సునీత తో కలిసి జెండా ఊపి ప్రారంభించడమే కాకుండా స్వయంగా ర్యాలీలో పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించని వారికి తాము కూడా ఎప్పటికీ సహకరించబోమని కరాఖండిగా చెప్పారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అధికారులు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా ప్రభుత్వ సిబ్బంది కూడా ప్రతి ఒక్కరు నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడంలో వనపర్తి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానం లో నిలుపుదామని చెప్పారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిరోజు రోడ్డు భద్రతపై కొంత అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ డ్రైవింగ్ కారణంగా జీవితాలను నాశనం చేసుకోకుండా, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు. కాలికో, చేతికో ప్రమాదం జరిగితే కృత్రిమ అవయవాలను అమర్చడానికి వీలుంటుంది కానీ తలకు గాయాలయితే ప్రాణాలకే ప్రమాదం కాబట్టి హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. రోడ్ సేఫ్టీ పై పత్రిక విలేకరులు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కథనాలు రాయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బైక్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు మనం పాటించడమే కాకుండా ఎదుటివారిలో కూడా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు భద్రత వారోత్సవాలను మార్చి మాసోత్సవాలుగా నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ డి సునీత మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల ద్వారా నిత్యం ఎంతో మంది మరణిస్తున్నారని, కాబట్టి ప్రజలు ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీ పాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకి ఆధునిక ద్విచక్ర వాహనాలు కొనివ్వడమే కాకుండా వారు అత్యధిక వేగంతో వెళ్లకుండా కంట్రోల్ కూడా చేయాలన్నారు.యువత అధిక వేగం వల్ల అనర్థాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. యువత కొంతమంది స్టైల్ కోసం హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యం చేస్తారని, ఆ పద్ధతి ప్రాణాలకే ముప్పు తెస్తుందని చెప్పారు. కాబట్టి ప్రతి ఒక్కరు బైక్పై వెళ్లేటప్పుడు రోడ్ సేఫ్టీ రూల్స్ పాటిస్తూ హెల్మెట్ ధరించి వెళ్లాలని తెలియజేశారు.బైక్ ర్యాలీ సందర్భంగా నల్లచెరువు కట్టపై రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా రవాణా శాఖ అధికారి మానస, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, ఇతర అధికారులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండగ జరుపుకుంటాం బకాయి జీతాలు చెల్లించండి మహాప్రభో

**- పార్కుల వేతనాల బిల్లులు తక్షణమే చెల్లించండి....**



కాకినాడ, జనవరి 8(నిజం ప్రతినిధి): కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పార్కుల కూలీలకు, కాకినాడ స్పెషల్ సానిటేషన్, టాయిలెట్ కార్మికులకు బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కుళాయి చెరువు పార్కు, గాంధీనగర్ పార్కుల్లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ కార్మికులకు సంక్రాంతి పండగ జరుపుకుంటాం బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని ప్రసాద్ అన్నారు. పార్కు కూలీలకు రెండు నెలలుగా జీతాలు మంజూరు చేయడం లేదని, చాలీచాలని జీతాలతో అర్థ ఆకలితో పనిచేస్తున్నారని సంక్రాంతి పండగ పూట వస్తువులు ఉండే పరిస్థితి వస్తుందని,బకాయి జీతాలు తక్షణమే చెల్లించి కార్మికుల సంక్రాంతి పండగలు జరుపుకునేందుకు సహకరించాలని ఆయన అన్నారు. కాంట్రాక్టర్ 9 నెలల బకాయి వేతనాల బిల్లులను కార్పొరేషన్ అధికారులు తక్షణమే చెల్లించాలని, బిల్లులు సకాలంలో చెల్లిస్తే కార్మికులకు జీతాలు మంజూరు అవుతాయని సంక్రాంతి లోపు చెల్లించాలని ఆయన అన్నారు. కాకినాడ స్పెషల్ సానిటేషన్, టాయిలెట్ కార్మికుల 3 నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, సంక్రాంతి లోపు బకాయి వేతనాలు చెల్లించి స్వీట్ కబురు అందించాలని, సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు సహకరించాలని ఆయన అన్నారు. కార్మికులకు రావాల్సిన రాయితీలో బకాయి జీతాలు చెల్లించడం లేదని వారు ఉసురు తగులుతుందని ఆయన అన్నారు. ఈ పండగకు చంద్రన్న కానుకలు అందజేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి జీతాలు తక్షణ చెల్లించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, రామలక్ష్మి, కుమారి, లతా తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలు వేడుకవులకు ఏర్పాట్లు




కాకినాడ, జనవరి 8 (నిజం ప్రతినిధి):సంక్రాంతి సంబరాల్లో భాగంగా పిఠాపురంలో ఈ నెల 9 నుంచి మూడు రోజుల పాటు జరగనున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో గురువారం ఉదయం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్.. అధికారులతో కలిసి ఆయా శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత ఆయన పిఠాపురం రోడ్డు భవనాల అతిథి గృహం నుంచి కుక్కుటేశ్వర స్వామి దేవాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం మీదుగా రోడ్డు మార్గంలో కాలి నడకన సంక్రాంతి సంబరాలు జరగనున్న ఆర్ .ఆర్.బి.హెచ్ఆర్ కళాశాల గ్రౌండ్ కు ట్రైల్ వాక్ నిర్వహించారు. అక్కడ జరుగుతున్న సభా వేదిక, స్టాల్స్, సాధరణ ప్రజలు, వీఐపీ ప్రవేశించే మార్గం, పీఏ సిస్టం ఇతర ప్రదేశాలను పరిశీలించారు. అక్కడ నుంచి పాడా కార్యాలయానికి చేరుకుని, రానున్న మూడు రోజులు పాటు అధికారులు నిర్వర్తించాల్సిన విధులపై ఆయా శాఖల అధికారులకు ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ దిశానిర్దేశం చేశారు.ఈ పరిశీలనలో ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు, ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ, ఆర్ అండ్ బీ ఎస్ఈ జీ.కాంతు, పాడా పీడీ ఎ.శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఏఈఐఈ సీ.బాబురావు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా వద్దు సంక్రాంతి
# సంబరాల్లో ప్రాణాలతో ఆటలొద్దు

**- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్**
**- నైలాన్ దారాలు ప్రాణాంతకం, సాధారణ దారాలతోనే గాలిపటాలు సురక్షతం**
**- కరెంట్ స్థంభాలకు దూరంగా, మైదానాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలి**
**- భవనాలపై నుంచి గాలిపటాలు, భద్రత తప్పనిసరి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 08 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పరిధిలో చైనా మంజాను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారురాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని,జిల్లా వ్యాప్తంగా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు,ప్రజలు, వాహనదారులు, పక్షులకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గతంలో చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, కొన్నిసార్లు గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. ఈ కారణాల దృష్ట్యానే చైనా మంజాపై సంపూర్ణ నిషేధం విధించబడిందని జిల్లా ఎస్పీ తెలిపారు.చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టంఉ 1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా, ఎవరికీ హాని కలగని సాధారణ దారాలతో గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసే వారు తప్పనిసరిగా కరెంట్ స్థంభాలకు దూరంగా, మైదానాలు వంటి సురక్షతమైన ప్రదేశాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు. అలాగే బిల్డింగులపై నుంచి గాలిపటాలు ఎగురవేసే వారు తగిన భద్రతా చర్యలు పాటించి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.ఎవరైనా చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్ఉ100కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# పిఠాపురం వేదికగా మూడు రోజులపాటు ‘పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు’

**- పీఠికాపుర సంక్రాంతి ఉత్సవాలను ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**
**- నియోజకవర్గంలో సుమారు రూ.212 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**




కాకినాడ, జనవరి 8 (నిజం ప్రతినిధి):కాకినాడ జిల్లా పిఠాపురం వేదికగా ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న‘పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుక్రవారం ఉదయం పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం పేరిట నిర్వహించనున్న ముందస్తు సంక్రాంతి సంబరాలను ఆర్ఆర్బీహెచ్ఆర్ కళాశాల మైదానంలో ప్రారంభిస్తారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న రూ.186 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,రూ.26 కోట్లతో పూర్తి చేసిన పలు పనుల ప్రారంభోత్సవాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేయనున్నారు.అనంతరం సంక్రాంతి మహోత్సవంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాళ్లను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిలకిస్తారు. సాయంత్రం పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ముంపునకు గురైన ఇందిరానగర్ కాలనీ, రైల్వే స్టేషన్ సమీపంలోని మోహన్నగర్లను డిప్యూటీ సీఎం సందర్శిస్తారు. శనివారం ఉదయం గొల్లప్రోలు ప్రాంతంలోని ఇళ్ల స్థలాలను పరిశీలించిన అనంతరం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుని శాంతి భద్రతలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాలకు చేరుకుని రూ.10.11 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. సంక్రాంతి మహోత్సవాలు పిఠాపురంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు భారీ స్థాయిలో జరగనున్నాయి. మొదటి రోజు సంక్రాంతి పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జానపదగీతాలాపనలు, వీర నాట్యాలు, ఉరుముల నృత్యాలు, తప్పెట గుళ్లు, గరగు నృత్యాలు, లంబాడ నృత్యం, డప్పులు, గిరిజన సంప్రదాయ నృత్యరీతి థింసా, కూచిపూడి, భరతనాట్యం తదితర శాస్త్రీయ నాట్య ప్రదర్శనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. రెండో రోజు జనవరి 10వ తేదీన కేరళ సంప్రదాయ మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలు ఉంటాయి. చివరి రోజు జనవరి 11న గ్రామీణ జానపదుల పాటలు, సినీ మ్యూజికల్ నైట్ కార్యక్రమాలు ఉన్నాయి.

# రోడ్డు భద్రతా నియమాలు
# ప్రతి పౌరుడు విధిగా పాటించాలి

**- అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది ఎం రఘు**
**- వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఆదేశాల మేరకు**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 08 (నిజం చెపుతాం)గురువారం రోజు గోపాల్ పేట్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత మాసోఉత్సవం మరియు నేషనల్ రోడ్డు సేఫ్టీ మంత్ లో భాగంగా జూనియర్ కాలేజ్ నుండి తెలుగు తల్లి చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది ఎం రఘు మాట్లాడుతూ. మద్యం సేవించి వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో వాహనలు నడపరాదని, విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాము అని 18 సంవత్సరాలు దాటిన తరవాత వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ రూల్స్ మరియు నియమ నిబంధనలను పాటించకపోవడం వలన దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల సుమారు 1,72,000 మంది చనిపోతున్నారు. రోజుకు 470 మంది మరియు ప్రతి గంటకి 20 మంది రోడ్డు ప్రమాదల వల్ల చనిపోతున్నారని, అవగాహన కల్పించడం జరిగింది. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానుల పై కేసులు నమోదు అవుతాయి అని తెలియజేశారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకూడదని రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అందుకు మనమందరం రోడ్డు భద్రత ప్రమాణాలతో కూడిన ప్రతిజ్ఞ చేసి సురక్షతమైన ప్రయాణాలు చేయాలి తెలియజేశారు. ఈ సందర్భంగా. కార్యక్రమంలో గోపాల్ పేట్ ఎస్సై జగన్మోహన్,జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాసులు,దేవన్న మిగతా లెక్చరర్స్,పారాలిగల్ వాలంటరి బంకల రవీందర్,అరుణ, పాల్గొన్నారు.

# వేములవాడ గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు

**- పలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి**



నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 8 గురువారం1 కోటి 40 లక్షలునిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వంఅసెంబ్లీ లో మాట్లాడిన రెండు రోజుల్లోనే నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు,భక్తులు,పర్యాటకులురాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ.1 కోటి 40 లక్షల నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వేములవాడకు వచ్చే భక్తులు, పర్యాటకులకు మరింత ఆహ్లాదకరమైన అనుభూతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని పలు మార్లు కోరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కూడా గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపగా,రెండు రోజుల క్రితం అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు త్వరలోనే బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ఆ హామీకి అనుగుణంగానే మంగళవారం (+శీ.=చీశీ. 10, ఙఖ్వస 07/01/2026)గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు కోసం రూ.1.40 కోట్ల నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పత్యేక కార్యదర్శి జయేష్ రంజాన్ అధికారిక ఉత్తర్వులు విడుదల చేసారు..

ఈ నిర్ణయంతో వేములవాడ పట్టణ ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బోటింగ్ ఏర్పాటు ద్వారా పర్యాటక ఆకర్షణ పెరగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని వారు అభిప్రాయపడుతున్నారు.

వేములవాడ పట్టణంలో ఒక వైపు 150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ,47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో నేడు బోటింగ్ ఏర్పాటు కోసం ప్రభుత్వశీ 1 కోటి 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో వేములవాడ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

కాగా అసెంబ్లీ లో రాజన్న ఆలయ గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయాలని కోరిన రెండు రోజుల్లోనే 1 కోటి 40 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణ రావులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని విప్ పేర్కొన్నారు.

# సరుకు, ప్రజా రవాణా వాహనముల డ్రైవర్లకు అవగాహన సధస్సు

**- జాతీయ రహధారి భద్రత మహెూత్సవాలు 2026:**













తంగళ్లపల్లి, జనవరి 8, నిజం చెపుతాం)రాజన్నసిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం మండేపల్లి తెలంగాణ ఇంటర్నెషనల్ డ్రైవింగ్ స్కూల్ ల్లో (టీజీటీడీ ) తెలంగాణా ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సరుకు ప్రజా రవాణా వాహనముల డ్రైవర్లకు 2026 జాతీయ రోడ్ భద్రత మహెూత్సవాలు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి అవగాహన సధస్సు ఏర్పాటు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిదులుగా జిల్లా ఎస్పి మహేష్ గీతే ఐపిఎస్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగర్వాల్, హాజరై డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, వాహనములు నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా బైక్ నడిపేవారు హెల్మెట్ ధరించాలని, సైకిల్ నడిపేవారు కూడా సైకిల్ హెల్మెట్, కారు నడిపేవారు సీటుబెల్ట్, ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ఓవర్ టాక్ చేయరాధని, ప్రమాదం జరిగిన క్రమమంలో భాధితుడిని గంట లోపే ఆసుపత్రికి తరలించాలని, వాహన దారులకు సూచించారు. ప్రతి ఒక్క వాహన దారులు కచ్చితంగా లైసెన్స్, వాహనముకు ఉండవలిసిన పత్రాలు కలిగి వుండాలని, ఎక్కువ మంది ప్యాసింజర్లను వాహనాలలో ఎక్కించుకోవడం, రాంగ్ రూట్ లో వెళ్లడం ట్రాఫిక్ రూల్స్ కీ వ్యతిరేక చర్య అని, ఎవరైనా ట్రాఫిక్ రూల్స్ పాటించక పోతే వారిపై పోలీసులు తగిన చెర్యలు తీసుకోవడం జరుగుతుందని,18 సంవత్సరాలు నిండని వారు వాహనములు నడపరాధని, ఒకవేళ వారు నడిపే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఆ వాహన యజమాని పై కేసు అవ్వడమే కాకుండా, వారి లైసెన్స్ రద్దు చేసి, వాహనం సీజ్ చేయడం జరుతుందని తెలిపారు. ప్రయాణం చేసే ప్రతి ఒక్కరిని డ్రైవర్లు క్షమంగా తమ గమ్యాలకు చేర్చే భాద్యత డ్రైవర్లపై ఉందన్నారు. వాహన దారులు, వివిధ వాహనములు నడిపే వారు ట్రాఫిక్ లలో సమయ పాలన పాటించి, ఆగి నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. అనంతరం డ్రైవర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టీవో, ఏఎంవిఐ లు, సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ వేములవాడ డిపో మేనేజర్ శ్రీనివాస్ లతో పాటు రవాణా శాఖ సిబ్బంది, వివిధ డ్రైవర్స్ యూనియన్స్ అధ్యక్షలు, కళాకారులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదగాలి...

**-సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివాజీ**

**-వేములవాడలో ఆరే, ఆరె క్షత్రియ జిల్లా సంక్షమం తరుపున నూతన సర్పంచులకు ఘన సన్మానం**



నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 8: గురువారంఆరె కులస్తులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని అరె సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆరె, ఆర్య క్షత్రియ సంక్షమ సంఘం అధ్యక్షుడు సిలువేని మల్లేశం ఆధ్వర్యంలో జిల్లాలోని పలు గ్రామా ఆరె, ఆర్య క్షత్రియ కులానికి చెందిన వారు సర్పంచులు, ఉప సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా వేములవాడ పట్టణంలోని హరిమల గార్డెన్ లో ఘన సన్మానం గావించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా శివాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల కు పైగా జనాభా కలిగి ఉండగా 8 నుండి 10 నియోజకవర్గాల్లో గెలుపును నిర్దేశించే విధమైన ఓటర్లు కలిగి ఉన్నామని చెప్పారు. గ్రామపంచాయతీ నుండి జరిగే ప్రతి ఏ ఎన్నికైన ప్రతి ఒక్కరు పోటీలో నిలుచుని రాజకీయంగా ఎదగాలని ఆయన ఆకాంక్షంచారు. జనాభా ప్రతిపాదికన మనకు రావలసిన ప్రతి హక్కును ప్రభుత్వం ద్వారా రాబట్టుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచులు ఇటిక్యాల రాజు, ఎంద్రాల ప్రసాద్, సాండేసారి సౌజన్య -మల్లికార్జున్, కొడేగానీ వెంకటేష్, ఇరువల సౌందర్య మహేందర్, మోహన్ రావు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి 42 మందిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షుడు సిలువేరి మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఎంద్రాల అశోక్, ఉపాధ్యక్షలు సూరదేవరావు, రాష్ట్ర నాయకులు సూరారం శివాజీ, జెండా రాజేష్, మనోహర్, ఇటికాల లింగయ్య తదితరులు ఉన్నారు.

# గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 8 గురువారంగ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..గురువారం వేములవాడ పట్టణంలో రాజన్న సిరిసిల్ల జిల్లాశ్రీ కృష్ణ బలరామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన యాదవ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు..ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు అభినందించారు.. ప్రజలు పలు సందర్భాల్లో ప్రశ్నించే గొంతుకలకు అవకాశం ఇస్తున్నారని అందులో భాగంగా నేడు మీరందరూ గెలిచి రావడం జరిగింది అన్నారు...నేడు జరిగే సన్మానం మీపై మరింత బాధ్యత పెంచుతుందని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు పోవాలని అన్నారు..అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.. తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.. కులం ఒక బలం బలగం అని ఇతర కులాలను కలుపుతూ ముందుకు పోవాలన్నారు..మొన్నటి ఎన్నికల్లో చాలామంది బీసీ బిడ్డలు జనరల్ స్థానాల్లో ఎన్నికవ్వడం శుభ పరిణామం అన్నారు.. రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్ గాంధీ ఢిల్లీ నుంచి నిధులు నేరుగా పల్లెల్లోకి వచ్చేలా చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేశారని తెలిపారు.. గత పాలకులు ప్రజల మద్దతుతో గెలిచి మన ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారని వేములవాడ వెనుకబాడుతనానికి కారణం అయ్యారని పేర్కొన్నారు...ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు తున్నట్లు తెలిపారు... నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారుపట్టణంలో 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు రోడ్డు పనులు, 150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు.. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా మార్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు..యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. నా గెలుపులో సైతం యాదవులు క్రీయశీలంగా పనిచేశారన్నారు. యాదవుల సభ్యులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానాని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి సంతోష్ యాదవ్, జెకె యాదవ్, సంఘ స్వామి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, తిరుపతి బాబు యాదవ్, సిర్రం ప్రసాద్ యాదవ్, మామిండ్ల పర్శరాములు యాదవ్, కాశవేని మహేష్, మల్లేశం, సత్తయ్య యాదవ్, జక్కుల మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లతో జరపాలి!



**జాతీయ పార్టీల ఎంపీలు ఉలుకు పలుకు లేకుండ ఉన్నారెందుకు!**
**కేంద్రాన్ని ఒప్పించి రిజర్వేషన్ల అమలుకు కృషిచేయాలి! లేదా రాజీనామాలకు సిద్ధపడాలి**
**పలుమార్లు డిల్లీ వెళ్తున్న సిఎం బీసీ బిల్లులపై ప్రధాని, రాష్ట్రపతిపై ఒత్తిడి చేయడం లేదేందుకు!**
**రిజర్వేషన్లపై మరో మారు అసెంబ్లీలో చర్చిస్తామన్న సిఎం చర్చించక పోవడం లోని ఆంతర్యమేమిటి!**
**మున్సిపల్ ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లతో జరపాలి!రిజర్వేషన్లు అమలు చేయకుండ ఎన్నికలు జరిపితే ఆందోళన తప్పదు!!**

పొలాస నరేందర్ ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘము ఉత్తర తెలంగాణ జిల్లాలు

పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండ ఎన్నికలు నిర్వహించడమే కాకుండా,మున్సిపల్ ఎన్నికల్లో కూడ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండ ఎన్నికలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండడం పట్ల పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ ఆగ్రహన్ని వ్యక్తం చేశారు. వివిధ పనులపై పలుమార్లు డిల్లీ వెళ్తున్న సిఎం రేవంత్ అఖిలపక్షన్ని డిల్లీకి తీసుకువెళ్లడం లేదెందుకు, ప్రధాని, రాష్ట్రపతిలపైన ఒత్తిడి చేయడం లేదెందుకని పొలాస నరేందర్ ప్రశ్నించారు. రాష్ట్రానికి చెందిన జాతీయ పార్టీల ఎంపీలు 16 మంది బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా, ఉలుకు పలుకు లేకుండా ఉన్నారేందుకని నరేందర్ అన్నారు.

బీసీ రిజర్వేషన్లపై మరోమారు అసెంబ్లీలో చర్చిస్తామన్న సిఎం రేవంత్ ఎందుకు చర్చించలేదని, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా,శాస్త్రీయంగా, సంపూర్ణంగా రిజర్వేషన్లు కల్పించాలని,లేని ఎడల బీసీల ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడడం ఖాయమని పొలాస నరేందర్ అన్నారు.

# సారంపల్లి గ్రామ సర్పంచికి సన్మానం:

తంగళ్లపల్లి, జనవరి 8, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండల, నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సి) మెడికల్ ఆఫీసర్ డా. చంద్రిక రెడ్డి ఆధ్వర్యంలో సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య నీ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల సర్పంచ్ పొన్నం లక్ష్మణ్, సిహెచ్ ఓ కృష్ణమూర్తి, సీనియర్ అసిస్టెంట్ కరుణాకర్, సూపర్వైజర్ రాంబాయి, ఎఎన్ఎంఎస్, ఆశ కార్యకర్తలు, గుగ్గిళ్ల శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికై రిలే నిరాహార దీక్ష



**- రాకేష్ సావనపల్లి**

ఇల్లంతకుంట జనవరి 8(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండల ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఎమ్మెల్యే ఇల్లంతకుంట మండల ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు, వెంటనే ఎమ్మెల్యే స్పందించి డిగ్రీ కళాశాల మంజురు చేయాలి, రోడ్ల సమస్యలు పరిష్కరించాలి, క్రీడాకారులకు మినీ స్టేడియం మంజూరు చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది, హామీ ఇచ్చేంతవరకు రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందని అన్నారుఈ కార్యక్రమం లో సిపిఐ మండల తీపిరెడ్డ తిరుపతి రెడ్డి,గుంద్రేడ్డి రాజు,మ్యాకల మల్లేశం,తదితరులు పాల్గొన్నారు